అమృతాంజనము
అన్ని నొప్పులకు
60 సంవత్సరములుగా పేరొందినది
AMRUTANJAN

ఆంధ్రపత్రిక

300529

కె.వి.వోర్‌గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 75 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 15-6-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

గోవా గవర్నర్ జనరల్ పైజాతీయవాదులకల్పులు

శ్రీ నెహ్రూ రాకపై అమెరికా స్థితి

అధ్యక్ష కార్యాలయంచే స్వయంగా ఏర్పాట్లు

వాషింగ్టన్, జూన్ 13: భారత రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డెలెస్‌ల మధ్య జరగవలసివున్న చర్చా వేళం రద్దయినట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. శ్రీ డెలెస్‌కు పని ఎక్కువగా వున్నందువల్ల ఇలా చేయవలసి వచ్చిందట.

అమెరికా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రయాణం వ్యవహారం విషయమై మాట్లాడడానికి శ్రీ మెహతా శ్రీ డెలెస్‌తో మాట్లాడాలని ఏర్పాటు చేసుకున్నారు. అమెరికా అధ్యక్షునికి అబ్బు చేసింది. గనుక శ్రీ నెహ్రూను కలుసుకుని మాట్లాడే అవకాశం అయినట్లు వచ్చేది లేదనీ చర్చించాలని శ్రీ మెహతా అనుకున్నారు.

భారత రాయబారి కార్యాలయం ఉద్యోగులతో అమెరికా ఉద్యోగులు తమ విషయమై మాట్లాడుతున్నట్టు చెప్పుకున్నారు. వీరు శ్రీ నెహ్రూ పర్యటన ఆలోచనతోనే ఏర్పాట్లు చేస్తున్నారు.

అసలు శ్రీ నెహ్రూ యాత్రకు సంబంధించిన వ్యవహారాన్నంతా కార్యాలయమే చూచుకుంటున్నట్టు అందువల్ల శ్రీ నెహ్రూ యాత్రకు ఎంతమాత్రం తెలియదని విదేశాంగ శాఖ ప్రతినిధులు చెబుతున్నారు.

[illegible] ఆరోగ్యం బాగుపడి, [illegible] పరిస్థితులలో, [illegible] శ్రీ నెహ్రూ [illegible]

కేంద్రశాఖల పేర్లలో మార్పులు

న్యూఢిల్లీ, జూన్ 13: ఇకనించి [illegible] వాణిజ్య శాఖ పేరిట మంత్రులలో శ్రీ డి. [illegible] వాణిజ్యమంత్రి [illegible] శ్రీ నిత్యానంద కానుంగోను పరిశ్రమలమంత్రి [illegible], శ్రీ యం. యం. హనుతారీ పరిశ్రమల మంత్రి అని పేర్లు పెట్టాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. వీరందరికీ శ్రీ కృష్ణమాచారి వాణిజ్య పారిశ్రామిక మంత్రిగా ఉంటారు.

గుజరాత్ రాష్ట్రనిర్మాణానికి సన్నాహం

బొంబాయి, జూన్ 13: గుజరాత్ రాష్ట్రనిర్మాణ సమస్యకు సంబంధించిన ఉద్యోగుల బదిలీ, ఆర్థికాది విషయాలను బొంబాయి, సౌరాష్ట్ర, కచ్చి ఉన్నతోద్యోగులు చర్చించారు.

బ్రిటన్‌తో సింహళం వ్రాసుకున్న కాగితాలు

మాయం అయిపోయినాయని శ్రీ భండారనాయకే ఆరోపణ

కొలంబో, జూన్ 13: దేశంలో పోలీసు వ్యవహారాలకు, బ్రిటిష్ స్థావరాలకు సంబంధించిన అన్ని కాగితాలను పూర్వపు కొలోనియల్ ప్రభుత్వం నాశనం చేసినట్లు ఆ కాగితాలు ఎంత వెదికినా కనిపించనట్లు శ్రీ లంక ప్రధానమంత్రి శ్రీ బండార నాయకే పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో ఇందుకోసం ఎంత వెదికినా ఏమీ లాభంలేక పోయిందని, ఏవో కొన్ని కాగితాలు కన్పించినా అవి చిత్రంగా, మర్మంగాను వున్నాయని గూడా ఆయన చెప్పారు.

శ్రీ లంకలో తెంకాయలే, కేతువాయక అనేచోట్ల బ్రిటిష్ స్థావరాలు ఏర్పాటయివున్నాయి. వీటిని ఏ షరతులను అనుసరించి ఉంచుకుంటున్నారో తెలిపేకాగితం ఏమీ లేదు. బ్రిటిష్‌వారితో ఒక రకమైన ఒప్పందాన్ని శ్రీలంక వ్రాసుకున్నది గాని అందులో ఈ స్థావరాలప్రసక్తి ఏమీ లేదు. ఈ రెండుచోటులు ఒకదానితో ఒకటి సహకరించుకోవాలని మాత్రం అందులో ఉంది. ఇది సామాన్యమైన మాట. దీన్ని అనుసరించి తెంకాయలే, కేతువాయికి స్థావరాలు ఏర్పాటయి వుండవచ్చు.

"పూర్వం ప్రభుత్వం ఈ విషయంలో ఏదో నాటకం ఆడించేదనిపించాలని నాకు అనుమానంగా వుంది. వారు పార్లమెంటులో రహస్యంగా బ్రిటన్‌తో ఎలాటి ఒప్పందాలుగూడా చేసుకోలేదంటూ చెబుతూవచ్చారు. కానీ ఈ స్థావరాలవిషయంలో ఏదో రహస్యమైన ఒప్పందం పదుర్చుకున్నట్లే భావించవలసివస్తున్నది. అట్లా భావించినా అందుకు సంబంధించిన కాగితాలు ఏమీలేవు. అని లేకపోవడంవల్ల ఏమీ చెప్పడానికి వీల్లేకుండాపుంది."

"ఒక వేళ మాజీ ప్రభుత్వం రహస్యంగా బ్రిటన్‌తో ఎటువంటి ఏర్పాట్లు చేసుకున్నా, వాటిని పాలించవలసిన అవసరం నాకు లేదు. నాకు కేవలం ప్రజలు; వారి క్షేమము. అంతే. ఈ స్థావరాలు యీ దేశంలో వుండటం శ్రీలంక అనుసరిస్తున్న విధానాలకు అనుకూలంగాలేదు. అని అంటూ వున్నంతవరకు ఏదో ఒక పైనికమాటలో చేరి వున్నట్లే అవుతుంది".

"అయితే కొలోనియల్ ప్రభుత్వం గూడా ఇలాటి విధానాన్ని అనుసరించ లేదు. వారు గూడా ఈ మండలాలకు దూరంగానే వున్నారు. నేను ఆ విధానాన్ని గట్టిగా, ఖచ్చితంగా, నిజాయితీగా అనుసరిస్తున్నాను. ముక్కుసూటిగా పోతున్నాను. ఇలాటి సందర్భంలో మనిలాంటివిలో సభ్యత్వం వున్న ఒక రాజ్యానికి ఇక్కడ స్థావరాలంటూ వుండటం అసంగతం. గనుక ఈ మాటలు చెప్పవలసి వస్తున్నది".

"బ్రిటన్‌తో పరస్పర సహకారం కోసం ఏదో ఒక ఏర్పాటుకు నేను ప్రతికూలుడనుకాదు. సాధారణమైన రక్షణ ఒప్పందంగూడా నాకు సమ్మతమే. పరస్పరం దురాక్రమణ నిరోధం ఏర్పాట్లను, చేసుకోవడం నాకు ఎప్పుడూ సమ్మతమే. ఈ ఏర్పాటు భారతదేశం అనుసరిస్తున్న పంచశీలను అనుసరించే వుండాలనిగూడా నాకు లేదు. నేను పరస్పర సహకారాన్ని కోరుతున్నాను".

"ఇప్పుడు శ్రీ లంకలో బ్రిటన్‌కు వున్న స్థావరాలను గురించి కాగితాలు పోయినాయి గాబట్టి, ఇందులో బ్రిటిష్ వారి భావన ఏమిటో నాకు తెలియకుండా వుంది. కేవు కౌన్సిల్లు ప్రధానుల సభకు పోయినప్పుడు ఈ సంగతులన్నీ మాట్లాడుతాను. ఈ స్థావరాలను తొలగించడంవల్ల పేర్కొన్న పరిస్థితులలో ఎటువంటి ఏర్పాట్లు జరగాలంటారో విచారిస్తాను."

అంతేగాక శ్రీ లంకను రిపబ్లిక్‌గా ప్రకటించాలని ఆలోచనలు చేస్తున్నాను. ఈవిషయాన్ని గూడా కేవు లండన్‌లో కదుపుతాను. శ్రీ లంక రిపబ్లిక్ రాజ్యంగా రూపుపొందిన అనంతరం కామన్ వెల్త్‌లో వుండాలా వద్దా ఇంకా ఆలోచించలేదు. ముప్పాతిక ముప్పాళ్లు తెగతెంపులు చేసుకోవచ్చు."

-భాషా సమస్య కారణంగా ఏర్పడ్డ అశాంతి ఇప్పుడు తొలగిపోయింది. పరిస్థితులు ఇప్పుడు ఎంతో బాగుపడ్డాయి. కనుక కామన్ వెల్త్ ప్రధానుల సభకు లండన్‌కు పోతాను" అని శ్రీ భండారనాయకే అన్నారు.

మంచందిగే స్థితిలో లేడని వార్త

మరొక ఇద్దరికి గాయాలు

బెల్గాం, జూన్ 13: గోవా గవర్నర్ జనరల్ పాలో బెనార్డ్ గడెస్ వెడుతున్న కారుపై జాతీయవాదులు తుపాకులు పేల్చినందువల్ల ఆయనతోపాటు మరో ఇద్దరు గాయపడినట్లు గోవానుంచి వార్త వచ్చింది.

ఈయన కారును ఐదుగురు గోవా జాతీయవాదులు ఎదుర్కొన్నారనీ, గవర్నర్ జనరల్ వెంట ఉన్న పోలీసులు కాల్పులు జరిపినందువల్ల ఎదుర్కొన్న వారిలో ఒకడు మరణించాడనీ తెలుస్తోంది.

పాంజింలో ప్రభుత్వాధికారులతో సంప్రదింపులు జరిపి, గవర్నర్ జనరల్ ఇంటికి తిరిగివస్తూండగా సాయంకాలం ఏడున్నర గంటలకు ఎదుర్కొన్నారు. వారు గోవా పోలీసులదుస్తులు ధరించి, పాంజింపు మూడు మైళ్ల దూరంలో ఉన్న కారంజాల్ ప్రాంతంలో కాచుకొని ఉన్నారు. ఆయన కారు రాగానే, కాల్పులు జరిపారు. ఇందువల్ల గవర్నర్ జనరల్‌కు కొద్ది గాయాలు తగిలాయి.

కారాబాలోని వసతిగృహంలోఆయన ఇప్పుడు మంచం దిగడంలేదు. గాయపడిన ఇద్దరినీ రాయ్‌బందర్ సెనికఆసుపత్రిలో చేర్చారు. ఈ ఎదుర్కొన్న వారిని పట్టుకోవడానికి పోలీసులు విస్తృతమైన ఆన్వేషణ జరిపిస్తున్నారు. [illegible] చేయలేదని తెలుస్తోంది.

'రష్యా వారి బూటకం'

పారిస్, జూన్ 13: జపానుమీద అణువు బాంబును వాడబడ్డని తాము చెప్పినప్పటికి అమెరికా వాడినదని మాస్కో రేడియో చేసిన ఆరోపణను అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ ట్రూమన్ ఖండించారు. రష్యామాట పట్టి బూటకం అని, అబద్ధం అని అన్నారు.

శ్రీ లంకనుంచి గోవాకు ఎగుమతులు

ఓడలలో చేర్చడానికి కార్మికుల నిరాకరణ

కొలంబో, జూన్ 13: శ్రీ లంక నుండి గోవాకు జరిగే ఎగుమతి సరకులను ఓడలలో చేర్చడానికి నిరాకరించే ప్రతిపాదనలను కొలంబో రేవు కార్మికులు వచ్చేవారం జరిపే సమావేశంలో పరిశీలిస్తారు.

ఈ కార్మిక సంఘ ప్రతినిధి ఇలా తెలియజేశారు: "ఇక్కడనుండి ప్రస్తుతం అధికంగా ఆహార పదార్థాలను, ఇతర వస్తువులను గోవాకు ఎగుమతి చేయవలసివుంది. గోవా స్వాతంత్ర్యోద్యమాన్ని సమర్థిస్తూ, ఈ ఎగుమతులు జరగరాదని భారతీయ రేవు కార్మికులు సూచించారు. దీనికి భిన్నంగా ఈ ఎగుమతులు జరుగుతున్నాయి. మామూలుగా [illegible] ప్రభుత్వ అధికారులు జోక్యం కల్గించుకోక పోతున్నారు. దీనికి సంబంధించి, కారణం ఏమీ లేకపోవడమే ఇందుకు కారణం. అందువల్ల ఈ ఎగుమతీ, దిగుమతులను చేయకుండా వుండే విషయాన్ని కార్మికులకు వదలి వేశారు. ఆ విధంగా గోవా స్వాతంత్ర్యోద్యమంపట్ల ప్రభుత్వం తన సానుభూతిని తెలియజేస్తోంది.

తిరుగుగా గోవాకు కాలుగు వేల టన్నుల ఆహార పదార్థాలు ఎగుమతికి సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. సాధారణంగా ఈ వస్తువులను అమెరికా నౌకలుగాని, పోర్చుగీసు నౌకలుగాని తీసికొని వెడతాయి.

ఖాన్ సాహెబ్ మంత్రివర్గం

అవకాశం ఇవ్వాలని లీగు నిర్ణయం

లాహోరు, జూన్ 13: ప్రస్తుత ఖాన్ సాహెబ్ మంత్రివర్గం శాంతి వాతావరణంలో పరిపాలించడానికి ఒక అవకాశం ఈయాలని ముస్లింలీగు అభిప్రాయపడుతోందని పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలోని ముస్లింలీగుపక్ష నాయకుడు సర్దార్ బహదూర్ ఖాన్ అన్నారు.

ఈయన కరాచీలో ముస్లింలీగు అధ్యక్షుడు సర్దార్ అబ్దుర్ రాబ్ నిస్తార్‌లో సంప్రదించివచ్చారు. ఒక స్థానిక ఉర్దూ పత్రికావిలేఖరితో ఇక తాము ముస్లింలీగు పక్షాన్ని పటిష్టంచేయడంలో కృషి చేయగలమన్నారు. రిపబ్లికన్ పక్షంలోనివారిని మా పక్షంలోనికి తిప్పుకోవడానికి ప్రయత్నించడం కంటే మా పక్షాన్ని బలిష్టంచేసికోవడమే మంచిదనీ, శాసనసభ్యులలో అధికులను కూడగట్టుకోవడమే విషయం పూర్తిగా యిమిడి యిందనీ ఆయన అన్నారు. ముస్లింలీగుపక్షాన్ని బలపరిచేందుకు శ్రీ నిస్తార్ ఒక ఉపసంఘాన్ని ప్రకటిస్తారని కూడా ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూతో చర్చలకు సాలాజార్ సంసిద్ధత

ఫ్రెంచిస్థావరాలను భారతదేశానికి ఇచ్చివేస్తున్నారనే స్మృతి

బెల్గాం, జూన్ 13: భారతదేశంలోని పోర్చుగీసు స్థావరాలవిషయమై శ్రీ నెహ్రూతో రాయబారాలను ఆరంభించటానికి తాను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నానని పోర్చుగల్ ప్రధానమంత్రి డాక్టర్ సాలాజార్ ప్రకటించారు.

లిస్బన్ పత్రికలలో ప్రచురితమైన యీ సమాచారాన్ని ఉదాహరించి యీ సాయంత్రం గోవాలోదీనిని ప్రకటన చేసింది. ఫ్రెంచి వలసలను భారత ప్రభుత్వానికి అప్పగించడం జరిగినందువల్ల, పోర్చుగీసు స్థావరాల విషయంలోగూడా భారత, పోర్చుగీసు దేశాలమధ్య సంప్రదింపులకు అవకాశం ఉన్నదని యీ ప్రకటన తెలియజేసింది.

ఈ చర్చలకు పోర్చుగీసు [illegible] ఖంగా ఉన్నదనీ అందులో యితర విషయాలను [illegible] ప్రకటించలేదు.

పత్రికలు, రేడియో గూడా ప్రభుత్వ ఆధీనంలో వుండటంవల్ల గోవా [illegible] యీ వార్తను ఎప్పుడు [illegible] యిస్తున్నాయి.

అయితే యిటీవల [illegible] ఏర్పాటుచేసిన 1200 [illegible] వారికి సమాచారాలు [illegible] డాక్టర్ సాలాజార్, [illegible] తమ వలసలను పోర్చుగీసు వదులుకోదని తెలియజేశారు.

తమ స్థావరాల విషయమై [illegible] ఒడంబడికను కుదుర్చుకోవలసిన పాశ్చాత్యరాజ్యాలు పోర్చుగీసు [illegible] వత్తిడి తెచ్చిఉండవచ్చునని [illegible] కులు భావిస్తున్నారు.

'భారత దేశంతో యుద్ధం' ప్రసంగం

కరాచీ, జూన్ 13: కాశ్మీర్‌ను "ఆదిపించుకోడానికి" పాకిస్తాన్ భారతదేశంతో యుద్ధం చెయ్యక తప్పదంటూ చేసిన ప్రసంగాన్ని నిరాకరించిన వలసినదని పాకిస్తాన్ ప్రభుత్వం సీరియస్‌గా తమ రాయబారి శ్రీ లాల్ షా బొఖారీని ఆదేశం ఇచ్చిందని తెలుస్తోంది. ఈమాదిరిగా ప్రసంగించడానికి పాకిస్తాన్ విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వలేదట.

పోర్చుగీసు సార్వభౌమత్వం శరణాగతి

దోడమర్గీ, జూన్ 13: పోర్చుగీసు సైన్యంలో రెండవ పార్టీ [illegible] శ్రీ లూయిజ్ లోపెజ్ 49-వ [illegible] పద్ద భారత కస్టమ్స్ పోలీసుకు లొంగిపోయారు.

ఇతని వయస్సు 28 సంవత్సరాలు. గోవాలో పోర్చుగీసు పాలన దుర్భరంగా ఉండటంవల్ల [illegible] భారతదేశంలో తలదాచుకోవడానికి వచ్చానని ఇతడు చెప్పాడు. గోవా ప్రజల విషాదమయ జీవితాన్ని శ్రీ లోపెజ్ అభివర్ణించాడు.

పైతరగతులకు పంపే విధానం

ఒకనెలలోగా నిబంధనల ఫలితాల సేకరణ

కర్నూలు, జూన్ 14: సెకండరీ పాఠశాలల్లో యీ ఏడాది ప్రమోషన్ల నిబంధనలు అమలు జరిపిన వివరాలు, ఫలితాలపై నివేదిక పంపవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరు ఆదేశించారు. ఈ నివేదికలు ఆధారంగా యీ నిబంధనలను సమీక్షించి అవసరమయితే నిబంధనలను తీవ్రతరం చేయడమో, లేక మరో ఏడాది కొనసాగించడమో నిర్ణయిస్తారు. నివేదికలు యీ నెలాఖరుకు అందుతాయి.

సేడు విద్యాశాఖ డైరెక్టరు విలేకరులతో మాట్లాడుతూ ప్రోత్తి నిబంధనలు కొంత ఆలస్యంగా పాఠశాలలకు పంపినా, శిక్షాదు లంతగా రాలేదనీ, వ్యతిరేకంగా ఆందోళన కూడా ఎక్కువ లేదనీ చెప్పారు. స్కూల్ ఫైనల్ స్థాయిని అందుకునే వుద్దేశంతో యీ నిబంధనలను క్రమేపీ తీవ్రతరం చేయడమే విద్యాశాఖ ఆశయమని తెలిపారు.

కార్యాలయాలకు వీలైన భవనాల పరిశీలన

'ఆంధ్రప్రదేశ్' ఏర్పాటుపై ముఖ్యమంత్రుల చర్చలు

హైదరాబాదు, జూన్ 14: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలకు, సిబ్బందికి, యీ నగరంలో గృహవసతి ఎంతవరకు లభించేదీ తేల్చుకొనుటకు, ఆంధ్ర హైదరాబాదు ముఖ్యమంత్రులు, ఉభయ ప్రభుత్వాల మంత్రులు, యివాళ సమాలోచనలు ప్రారంభించారు. ఈ సమాలోచనలు రేపు కూడా సాగుతవి.

ఈ సమాలోచనలకుపూర్వం ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ఉద్యోగులతో కలసి హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో తిరిగి, వివిధప్రాంతాలను, భవనాలను పరిశీలించారు.

ఆలోచన 1వ ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు, తక్షణం అవసరమయ్యే వసతులు విషయమే ప్రధానంగా చిరివాళ్ళ చర్చించినట్లు తెలిసింది.

ప్రస్తుతం హైదరాబాదు శాసనసభకు ఉన్న భవనాన్నే, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలోని 301 మంది సభ్యులకు సరిపోయేటుగా విస్తరింపజేయాలని తిప్పుకోవడితాల ఉద్యోగులలోనూ సంబంధిత్తులు ఇస్తూ, శాసనసభ్యులకు వసతిగృహాలు కట్టించాలని, ఉభయప్రభుత్వాల ప్రతినిధులు తాత్కాలికంగా అంగీకరించారు.

రేపు, రాజధానిలో పనిచేసే సంబంధుల విషయమై హైదరాబాదు ప్రభుత్వం తీసుకుచేసిన పథకాన్ని చర్చిస్తారు. ఈపథకాల ప్రకారం, ఎక్కువ విస్తీర్ణంలో 60 ఎకరాల విస్తీర్ణంలో ఐదుఅంతస్తుల పచివాలయ భవనాన్ని, రెండుఅంతస్తుల ఇన్‌స్పెక్టరు జనరల్ కార్యాలయాన్ని, ఫతేమైదాన్‌కు ఎదురుగా శాసనసభ భవనాన్ని నిర్మించాలని ఉద్దేశ్యం. యిన్ని భవనాలు నిర్మించడానికి చాలా డబ్బు ఖర్చుఅవుతుంది. ఇది ఇప్పుడు సాధ్యం కానందు కొత్తరాష్ట్రం యేర్పడినతర్వాత చూచుకోవచ్చునని ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

ఇవాళటి సమాలోచనలో, ఆంధ్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గోపాలరెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీ శేషావతారం రాష్ట్ర పునర్నిర్మాణ వ్యవహారాల ప్రత్యేకాధికారి శ్రీ ఆర్. ప్రసాద్ పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రేపు వస్తారు.

హైదరాబాదు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి డా॥ రాముకృష్ణరావు పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ మెల్లాచెరువు, పరిపాలనాశాఖమంత్రి డా॥ చెన్నారెడ్డి, స్థానిక సంస్థలమంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి. వి. రావు, ఆర్థికశాఖ కార్యదర్శి పి. దామోదరరెడ్డి, పి. డబ్ల్యు. డి. శాఖ కార్యదర్శి ఎల్. ఎస్. గుప్త, స్థానిక సంస్థలశాఖ కార్యదర్శి నజాఫ్ అలీఖాన్, ఇనుము, ఉక్కు కంట్రోలర్ అలీఅస్గర్, రాష్ట్ర పునర్నిర్మాణ వ్యవహారాల ప్రత్యేకాధికారి శేషగిరిరావు పాల్గొన్నారు.

రష్యానుంచి రైల్వే పరికరాలు

న్యూఢిల్లీ, జూన్ 13: రైల్వే పరికరాలను సోవియట్ యూనియన్ నుంచి భారతదేశం దిగుమతి చేసికొంటుంది. ఈ వస్తువులను రష్యా నుండి దిగుమతి చేసికొనడం ఇదే ప్రథమం. తూర్పు జర్మనీ, యుగోస్లావియా, ఆస్ట్రియా, పోలండు దేశాలనుండి కూడా ఈ సామగ్రిని భారత ప్రభుత్వం కొంటుంది. రష్యానుండి బ్రాడ్ గేజ్ లో ఉపయోగపడే పదిహేను బాయ్‌లర్స్ కొంటుంది. దీని ఖరీదు సుమారు అరవై ఐదువేల పౌనులు. యుగోస్లావియానుండి మీటర్ గేజ్‌లో ఉపయోగపడే 12 బాయ్‌లర్సు కు సుమారు 81 వేల పౌనులు, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించే భారీ పరికరాలను కొనేందుకు 17 ప్రత్యేక రైలు పెట్టెలకు 71 వేల పౌనులు, బ్రాడ్ గేజ్‌లో ఉపకరించే అరవై పోలండ్ ఇంజనులకు పద్దెనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల పౌనులు ఖర్చు కాగలవు.

గవర్నరు అయిన సబ్‌ఇన్‌స్పెక్టర్

అహ్మదాబాద్, జూన్ 18: మాంట్ ఆబూలో పోలీసు శిక్షణాలయంలో ప్రసంగిస్తూ, తానూ ఒకప్పుడు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం చేసిఉన్నట్టు బొంబాయి గవర్నర్ శ్రీ హరేకృష్ణ మహతాబ్ తెలియచేశారు.

ఓవర్సీర్స్ - డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
సిటి టెక్నికల్ కాలేజి
ఏలూరు రోడ్డు - విజయవాడ - 2.
ఎస్. ఎస్. ఎల్. సి గాని మెట్రిక్యులేషన్‌గాని (ప్యాస్ అయినా, [illegible] పోయినా) ఈ కోర్సు స్వయముగాగాని, లేక పోస్టుద్వారాగాని చదవవచ్చును. గవర్నమెంటులోగాని, లేక యితర సంస్థలలోగాని నెల 1 కి రు. 100 నుండి 280 వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుటకు కాలేజి గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు నూటికి 95 మంది ఉద్యోగములలో కలరు. ప్రాస్పెక్టసు, అడ్మిషన్ ఫారములకు ఒకరూపాయ మనియార్డరుద్వారా పంపవలయును. కాలేజి 19-6-56 న ప్రారంభమగును.
ప్రిన్సిపాల్.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్, రాజమండ్రి
ఆనందసుధ
బలమును, [illegible] ని,
వీర్యవృద్ధిని
కలిగించును
8 రూపాయలు
పిండి 1 కి
రు. 3-0-0
ANANDASUDHA
పిల్లలు. పెద్దలు. స్త్రీలు. అందరూ సేవించతగిన
దివ్యౌషధము

శ్రీ ధేబర్‌కు మరో ఏడు అధ్యక్ష పదవి

కాంగ్రెసు ఎన్నికలు వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 13: కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. యన్. ధేబర్ అధ్యక్ష పదవిని మరో సంవత్సరం పొడిగించాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

శ్రీ ధేబర్ అధ్యక్ష పదవి పొడిగింపు ఏర్పాటుల ప్రకారం 1957 జనవరితో అక్కరకొచ్చేలేదు.

కేంద్రమంత్రులు 1957 ఆరంభంలో ఎన్నికలు జరిగాని కొట్టి, అదే సమయంలో జరిగే కాంగ్రెసు సర్వ సభ్యుల సమావేశానికి కాంగ్రెసు ప్రతినిధులు ఎన్నికల్ని నాయిదా వెయ్యక తప్పదని అభిప్రాయపడ్డారు. అభిప్రాయపడ్డారు. అందువల్ల ఇండియన్ కాంగ్రెసు పక్షికి అధ్యక్షుడు కాంగ్రెసు ప్రతినిధులే హోదాగల అధ్యక్షుడు అవుతారని, ఆ తరవాత అధ్యక్షుని ఎన్నికకు, ప్రతినిధుల ఎన్నిక మరో యేడాది జరుగుతాయి.

శ్రీ నెహ్రూకు లండన్‌లో సత్కారసన్నాహం

న్యూఢిల్లీ, జూన్ 13: శ్రీ నెహ్రూకు కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి లండన్‌కు వెళ్ళినప్పుడు "లండన్ నగర గౌరవ స్వాతంత్ర్య" బిరుదాన్ని (ఆనరరీ ఫ్రీడం ఆఫ్ సిటీ ఆఫ్ లండన్) ఇచ్చి గౌరవిస్తారు.

వచ్చేనెల మూడవ తేదీన నగర సంఘ సమక్షంలో ఈ బిరుదాన్ని ఇస్తారు. ఈ బిరుదుకు సంబంధించిన కాగితాలతో ఒక పెట్టెను శ్రీ నెహ్రూకు బహూకరిస్తారు. ఆరోజున ఆసియాకు ప్రసారం చేసే కార్యక్రమంలో ఈ ఉత్సవ కార్యక్రమాన్ని బి. బి. సి. రేడియో ప్రసారం చేస్తుంది.

ఈ బిరుదులు వాగు లండన్‌లో ఎటువంటి పన్నులూ చెల్లించ వక్కర లేదు.

శ్రీలంకలో కాల్పులు

కొలంబో, జూన్ 14: శ్రీ లంకలో నూర్పుభాగంలో వున్న గాకోయాలో ఆంపరా మీద పోలీసులు భాష్పవాయువుదానికి సంబంధించిన మూకలమీద కాల్పులు జరిపినట్లు ఇద్దరు మరణించారు. అయితే కొలంబోలో అధికారులు ఇంకా ఈ వార్తలను ధృవపరచవలసి లేదు. కాని అక్కడి అల్లర్లు అణిగిపోయినట్టు, పరిస్థితులు శాంతంగా వున్నవని మాత్రం రక్షణశాఖవారు ప్రకటించారు.

కొలంబోలోనూగూడా పోలీసు కర్ఫ్యూ యథాప్రకారం వున్నాయి. వార్తా మాంటు భవనం నగరానికు ఎదురుగా వుండడం ప్రభుత్వం గట్టి ఏర్పాట్లు చేసింది.

"మెట్రిక్కు" దండయాత్రలు

ముఖ్యంగా ఇంగ్లీషుబడి చెట్టటంవల్ల; అపని చేయించం; 16 ఏండ్ల వయస్సుకు మెట్రిక్కు ప్యాసు కోరేవారు రండి; 12 యా. (కవి విద్యాలయం, బ్రాడీపేట 1-15 గంటాలు).

నోటిఫికేషన్

పారిశ్రామిక, వాణిజ్య శాఖ ఆంధ్రస్టేట్, మద్రాసు.

రాయలసీమ పాలిటెక్నిక్, బళ్లారి మండలి రిజర్వుడ్ సీట్లకు ఆంధ్ర విద్యార్థుల ప్రవేశవివరములు.

మైసూరు ప్రభుత్వమువారు, బళ్లారి మండలి రాయలసీమ పాలిటెక్నిక్ నందు ఆంధ్ర రాష్ట్రమునందలి విద్యార్థులకొఱకు కొన్ని స్థానములను రిజర్వు చేయ అంగీకరించియున్నారు. చేరదలచిన విద్యార్థులు వెంటనే సరాసరి, ప్రిన్సిపాల్, రాయలసీమ పాలిటెక్నిక్, బళ్లారి వారికి ప్రవేశపు దరఖాస్తు ఫారమునకు, ప్రాస్పెక్టస్ వగైరాలకు, స్వంతి అడ్రసుగల తిరిగివంతి పోస్టుబిళ్లలు అంటించిన కవరులోటి ప్రాసి పంపవలెను. దరఖాస్తులు ప్రిన్సిపాల్ గారికి 20-6-1956 తేదీలోగా చేరేట్లు పంపవలెను.

రాయలసీమ పాలిటెక్నిక్‌లో శిక్షణమబడు కోర్సులు:

(ఎ) డిప్లొమా కోర్సు:
1. సివిల్ ఇంజనీరింగు (కన్‌స్ట్రక్షన్ అండ్ డ్రాఫ్టుమన్‌షిప్) 8 సం॥ లు.

(బి) సర్టిఫికేటు కోర్సులు:
1. ఆటో మొబైల్ డ్రైవర్ మెకానిక్స్ 1 సం॥
2. ఎలక్ట్రిక్ వైర్‌మెన్ 1 సం॥
3. బ్లాక్ స్మిత్ 2 సం॥
4. కాబినెట్ మేకింగు 8 సం॥
5. జనరల్ మెకానిక్స్ 8 సం॥

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.



దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

జమ్మలమడుగు అవుట్ - ఏజెన్సీ

ముద్దనూరు రైల్ - హెడ్‌గా జమ్మలమడుగు అవుట్ - ఏజెన్సీని నిర్వహించుటకు దక్షిణ రైల్వే నిర్ణయించిన ఫారములో టెండరులను కోరుతున్నారు.

ఎప్పటికప్పుడు రైల్వేఆస్థినిర్వేషన్ ప్రకటిస్తున్న ప్రకారం, వచ్చేపోయే సుద్దు, పార్సిళ్ళ ట్రాఫిక్‌లను సంభాళించుటకుఅవుట్ - ఏజెన్సీ తెరువబడును.

మార్చ్ నీలుకాని టెండరు ఫారాలను, పెట్టు 1 కి రు 10 లు చెల్లించిన, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ రైల్వే, పార్కుటవున్, మద్రాసు, ఆఫీసునుండి 25-6-1956 తేదీ సా. 3 గంటల వరకూ లేక ఆ తేదీలోగా పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు.

రైల్వేకు, టెండరు డిపాజిటుగా రు 1000 చెల్లించి, చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు, లేక రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచి నుండి గానీ పొందిన క్యాష్ రసీదును టెండరులకు జతపరచి పంపాలి. రొక్కముగా చెల్లించు టెండరు డిపాజిటును, ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, మద్రాసులో 12-7-56 తేదీ సా. 3 గంటల వరకూ తీసుకొనెదరు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగానీ, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచీలో గాని చెల్లించి పట్టయితే, అలా చెల్లించి, పొందిన రసీదును 12-7-56 దాటకుండా చీఫ్ క్యాషియర్‌కు చేరేటట్లు పంపవలెను. టెండరుతో రాబడిపన్ను చెల్లించిన సర్టిఫికేట్‌ను టెండరుకు జతపర్చిన ఫారములో పంపవలెను.

టెండరులను సీలువేసిన కవరులలో పెట్టి, ఆ పైన "జమ్మలమడుగు అవుట్ ఏజెన్సీకి టెండరు" అని వ్రాసి పంపాలి. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, మద్రాసు, ఆఫీసుకు టెండరులు చేరవలసిన ఆఖరు తేదీ 20-7-1956 సా. 3 గంటలవరకూ. ఆలస్యంగా చేరిన టెండరులు, లేక పూర్తిగా పూరించని టెండరులు, లేక దక్షిణ రైల్వే సప్లయి చేసిన ఫారములో రాని టెండరులు, లేక టెండరు డిపాజిట్ రసీదు, మరియు రాబడిపన్ను చెల్లింపు సర్టిఫికేట్‌లు జతపర్చబడని టెండరులు నిరాకరించబడవచ్చును.

కోడ్లమీద గుద్దు రవాణా అనుభవము ఒక అదనపు అర్హతగా పరిగణించబడును.

కెవరల్ మేనేజర్, దక్షిణరైల్వే, మద్రాసు, కంట్రాక్టరు నిర్ణయాన్ని చేసెదరు. వారి నిర్ణయమే ఖరారైనదవుతుంది. ఎట్టి కారణమును చెప్పకయే ఏదైనా, లేదా అన్ని టెండరులను నిరాకరించు అధికారాన్ని కెవరల్ మేనేజర్ ఉంచుకొని ఉన్నారు.

సర్వీసులకు సంబంధించిన పూర్తి వివరాలు, పనిని నిర్వహించు సాధారణ షరతులు టెండరు ఫారాలతో సప్లయి చేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
6-6-56, మద్రాసు-8.

హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

27-6-56 తేదీ బుధవారము పాయింకాలము 4-30 గంటలవరకు కాకినాడ హైవేసు సూపరింటెండింగు యింజనీయరువారిచే ఈ క్రింద సుదవారింద పనులకు రోడ్డు చేయుటకు సీలువేసిన టెండర్లు తీసుకోబడును.

టెండరు ఫారములు దిని 14-6-56 నుండి 26-6-56 వరకూ ఆఫీసు పని దినములు కాలము ఒక్కొక్క రీచ్చికి రు. 10-2-6 సెల్సుటాక్సుతో సహా (ఈ డబ్బు వాపసు ఇవ్వబడదు.) చోడవరం డివిజనల్ యింజనీయరుగారి కార్యాలయం III Other remittances కు కట్టిన చలానా సహా దరఖాస్తుచేసిన వారికి యివ్వబడును. టెండర్లు ఆ రోజు పాయింకాలము 4-45 నిముషములకు తెరువబడును. ఒక్కొక్క రీచ్చి పని పూర్తిచేయుకాలము తొమ్మిది నెలలు.

పని పేరు		ప్రథమ ధరావత్తు సొమ్ము
1.	సూడెంనుండి ధారకొండవరకు మై%-2% రోడ్డు వేయుటకు	రు. 2100
2.	,, మై 2/0-3/0 ,,	రు. 2850
3.	,, మై 3/0-4/0 ,,	రు. 3000
4.	,, మై 4/0-5/0 ,,	రు. 2800
5.	లమ్మసింగి నుండి గంగరాజు మూడురులు వరకు మై 0/0-4/0 రోడ్డు వేయుటకు	రు. 3840
6.	,, మై 4/0-7/0 వరకు ,,	రు. 1690
7.	పాడేరు నుండి సుజనకోట మై 2/1+170 నుండి 6/0 వరకు రోడ్డు వేయుటకు	రు. 4450
8.	,, మై 6/0-12/-0 వరకు ,,	రు. 4510
9.	,, మై 12/0-15/0 ,,	రు. 4350
10.	,, మై 15/0-18/0 ,,	రు. 6750
11.	,, మై 18/0-24/0 ,,	రు. 2920
12.	పాడేరు నుండి ఒరిస్సా బోర్డరు వరకు హుకుంపేట కాచుమండి మీదుగా మై 0/0-6/0 వరకు రోడ్డు వేయుటకు	రు. 11000
13.	,, మై 6/0-12/0 ,,	రు. 7510
14.	,, మై 12/0-18/0 ,,	రు. 10100
15.	,, మై 18/0-24/0 ,,	రు. 2820
16.	రంపచోడవరమునుండి భద్రాచలము, మూరేడుమిల్లి, లక్కవరం, చింతూరు గ్రామములు మీదుగా మూరేడుమిల్లి నుండి చింతూరు వరకూ మిశ్రహాయించి అవగా చింతూరు నుండి నెల్లుపాక వరకు. మై 33/4-65/4 రోడ్డు వేయుటకు	రు. 6550
17.	అడ్డతీగలనుండి రాజవరము వరకు మై 24/6-32/0 వరకు రోడ్డు వేయుటకు	రు. 5750
18.	,, మై 32/0-37/1 వరకు ,,	రు. 3550
19.	సూడెంనుండి ధారకొండ వరకు మై 5/0-7/0 రోడ్డు వేయుటకు	రు. 5000
20.	,, మై 7/0-8/0 ,,	రు. 5830
21.	,, మై 8/0-10/0 ,,	రు. 4180
22.	మూరేడుమిల్లి నుండి చింతూరు వరకు రోడ్డు వేయుటకు మై 6/2 నుండి 13/2	రు. 8800
23.	,, మై 13/2 నుండి 16/0 ,,	రు. 1350
24.	,, మై 16/0 నుండి 22/2 ,,	రు. 15000
25.	,, మై 22/2 నుండి 33/4 ,,	రు. 8800

హెచ్. ఆర్. శాయోజీరావు,
సూపరింటెండింగు యింజనీయరు (హైవేసు) ప్రథమ సర్కిల్, కాకినాడ.

వ్యవసాయశాఖ, ఆంధ్రరాష్ట్రము

బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజి, కాలేజి ఫారమ్‌నందు "వ్యవసాయములో రిఫ్రెషర్ కోర్సు" లో ట్రెయినింగు పొందుటకు ముఖ్యముగా 16 నుండి 25 సం॥ ల వయస్సుగల యువక వ్యవసాయదార్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సు కాలపరిమితి ఆరు నెలలు. 1-7-56 నుండి 31-12-56 వరకు వుండగలదు. ఈ కోర్సు కాలములో వ్యవసాయము, పశువుల పెంపకము, మరియు పోషణ, డైరీయింగు, పండ్ల పెంపకము, కొయగూరలు పండించుడం, సహకార విధానము, మార్కెటింగు, యింకా వ్యవసాయమునకు సంబంధించిన అనేక విషయములు బోధింపబడును. తాము ట్రెయినింగులో గడించిన అనుభవమును స్వయముగా ఆచరణలో పెట్టగలవారే, యీ కోర్సునకు దరఖాస్తు చేయవలెను. దరఖాస్తుదార్లు తెలుగు చదువగను, వ్రాయనూ తెలిసియుండవలెను.

2. ట్రెయినింగు ఉచితముగా ఇవ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థికి ఉచితభోజనముక్రింద రు 15/- ఇవ్వబడును.

3. దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులను ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, గుంటూరుజిల్లా వారికి పంపవలెను.

4. దరఖాస్తునందు యీక్రింది వివరములుండవలెను.

(1) దరఖాస్తుదారుని పేరు, చిరునామా, ఆతడు చెందిన జిల్లా.

(2) ఆతని తండ్రిపేరు, లేక గార్డియన్ పేరు.

(3) వయస్సు, పుట్టిన తేది.

(4) ఏ తరగతి వరకు చదివినది.

(5) తెలిసిన భాషములు.

(6) తన తండ్రి, లేక పోషణకర్త లేక తాను కలిగియున్న భూములు విస్తీర్ణం, సర్వేనెంబర్లు, గ్రామములు సబు సర్టిఫికేటుతో నుండవలెను.

5. దరఖాస్తులు 25-6-56 తేదీకి ముందుపంపుండాలు, 0-8-0 పోస్టుస్టాంపులు అతికించిన స్వంత అడ్రసుగల కవరుతోటి పంపవలెను.

6. వీలున్నంతవరకు నివాస వసతి సౌకర్యము యేర్పాటు చేయబడును.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరు అండ్ ఫిషరీస్,
ఆంధ్రరాష్ట్రము.

దక్షిణరైల్వే, టెండరునోటీసు

మైసూరు రీజియన్‌కు పెంకులు హార్డిస్ బ్లాకులు వగైరాలు సప్లయి చేయుటకు

(సప్లయి కాలపరిమితి : 1-7-56 నుండి 30-6-57)

మైసూరు రీజియన్‌లోని మైసూరు, చెంగుమీరు, గుంతికల్లు, బళ్లారి, హుబ్లి, చెల్లాం జిల్లాలకు "పెంకులు హార్డిస్ బ్లాకులు వగైరాలు సప్లయి" చేయుటకు సీలు టెండర్లు, జూలై 10-7-56వ తేదీ మంగళవారం మ. 12 గంటలు దాటకుండా తమకు చేరేటట్లు పంపాలని రీజనల్ ఇంజనీర్ దక్షిణరైల్వే, మైసూరువారు కోరుతున్నారు.

2. టెండర్లు నిర్ణయించినఫారములో పంపవలెను. రీజనల్ ఇంజనీరు, దక్షిణ రైల్వే, మైసూరువారి ఆఫీసు నుండి ఫారము ఒకటికి రు. 5 (ఐదు రూపాయలు మాత్రం) రీజనల్ అక్కౌంట్సు ఆఫీసర్, దక్షిణరైల్వే, మైసూరు లేక తిరుచినాపల్లి, లేదా చీఫ్ క్యాషియర్, మద్రాసువారికి గాని, లేదా దక్షిణ రైల్వేమీద యే స్టేషన్ మాస్టరుకుగాని ప్రతి ఫారం ఖరీదుక్రింద చెల్లించి, పొందిన రసీదును దాఖలుచేసి, ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోనూ టెండరుఫారముఫర వాపసు యిచ్చేదిలేదు.

3. టెండరు ఫారము యితరులకు మార్చరాదు.

4. టెండరు ఫారములు 1956 జూలై 5 వ తేది గురువారం మ. 12 గంటల వరకు మాత్రమే జారీ చేసెదరు.

5. టెండరరు, టెండరువెంట ఒరిజినలులో ఇన్‌కంటాక్సు చెల్లించిన సర్టిఫికేటు పంపుకొనవలెను. లేదా పన్ను వేయదగిన ఆదాయం లేనియెడల అట్టి కాపీ ఒక దానిమీద తనకు పన్ను వేయదగిన ఆదాయం లేదని ప్రమాణపూర్వకముగా వ్రాసి ఆధిక్యముగా ఇన్‌కంటాక్సు ఆఫీసరుగారిచేతికూడా సంతకం చేయించిపంపుకొనవలెను.

6. బయానా సొమ్ము రు. 500/- ముందుగానే రీజనల్ అక్కౌంట్సు ఆఫీసర్, దక్షిణరైల్వే, మైసూరు, లేదా తిరుచినాపల్లి, లేదా చీఫ్ క్యాషియర్, మద్రాసువారికి జూలై 6 తేది, 1956 శుక్రవారం మ. 12 గంటలు దాటకుండా చెల్లించి, పొందినరసీదును టెండరుతో పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టు లేదా చెక్కు వగైరా టెండరుకు జతపర్చరాదు.

7. రీజనల్ ఇంజనీర్, మైసూరు, వారి ఆఫీసువద్ద జూలై 11 వ తేది 1956 బుధవారము మ. 12 గంటలకు టెండర్లు తెరిచెదరు.

8. ఏ కారణములు తెలుపకయే దాఖలైన టెండర్లలో యేదేని టెండరును గాని, లేక ప్రతి టెండరును, లేదా భాగముగాని నిరాకరించు అధికారము రీజనల్ ఇంజనీర్ ఉంచుకొని ఉన్నారు. అన్నిటికన్నా తక్కువ టెండరును లేదా ఏదైనా టెండరును, లేదా భాగమును అమోదించే బాధ్యత వారికి లేదు.

మెట్రో క్రాస్ వర్డు

85 A, హారిస్ రోడ్, మద్రాసు - 2,.
52 వ పోటీ ఫలితము

2 1 1 1 2 2 1 1 1 2 1

54 వ పోటీకి స్పెషల్ బోనస్.
కూపన్ కలెక్టర్లను వివరాలు అడుగండి

కేశనపల్లి, గుబ్బలపాలెము లలో సారా నేరాలు

రాజోలు, జూన్ 12: పామర్రు మండల సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీర్రాజు వారి సిబ్బందితో కేశనపల్లి, గుబ్బలపాలెం గ్రామాలలో దాడిచేసి 19 గాలనుల సారా 3 గాలన్ల పుల్లకల్లు పట్టుకొని ఎనిమిదిమందిని అరెస్టుచేశారు.

కడపజిల్లా హరిజన సేవా సంఘం

కడప, జూన్ 12: జిల్లా హరిజన సేవాసంఘం సర్వసభ్య సమావేశం మొన్న జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు-శ్రీ పి. రమణారెడ్డి ఉపాధ్యక్షుడు-శ్రీ బి. కొండయ్య, కార్యదర్శి- శ్రీ సి. వెంకటసుబ్బయ్య, సభ్యులు-శ్రీయుతులు, బి. చెన్నప్ప, జి. చెన్నయ్య, ఆర్. సి. సుబ్బయ్య, నందిమండలం వెంకటదాసరి, కుందారామయ్య, బి. చెన్నయ్య, వి. యం. రామయ్య, బందెల ఎల్లయ్య, నాగిరెడ్డి సుబ్బారెడ్డి, యం. గురవయ్య, వై. పెంచలయ్య, జి. వెంకటయ్య, కె. దేవదానం, యల్. పుల్లయ్య.

తాలూకా శాఖా సంఘాలేర్పరచి ప్రచారం జరపడానికి ప్రభుత్వ సహాయం అర్థించారు. సేవాసంఘం నియమించే వ్యక్తులకే హరిజన వసతి గృహాల నిర్మాణం అప్పగించాలని కోరారు.

అమ్మకమునకు

1. ఒక ఫెర్గూసన్ పవర్‌టైన్ ట్రాక్టర్.
2. ఫెర్గూసన్ ఎక్విప్ మెంటు.
(ఎ) టిల్లర్, (బి) డిస్క్ హారో (సి) మోవర్, (డి) 16" సింగిల్ ఫర్రోప్లో, (ఇ) బాన్‌టిప్పింగ్ ట్రెయిలర్ 8 టన్నులు. వివరములకు: మేనేజరు, కిసాన్. హౌకాహౌస్, హైదరాబాదు-4.

పి. బి. ఎస్. కాలేజి, నిడుబ్రోలు.

తిగిన యోగ్యతలు గలవారి నుండి క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు 28-6-56 లోగా కోరబడుచున్నవి.

ఇంగ్లీషు, హిస్టరీ, పొలిటిక్స్-లెక్చరర్లు.
తెలుగు, హిందీ-పండితులు.
తెలుగు ట్యూటరు-ఒకరు.
ఫిజిక్స్ డిమాన్‌స్ట్రేటరు-ఒకరు.

దరఖాస్తుదార్లు తమ దరఖాస్తు కాపీలను ఆంధ్ర యూనివర్శిటీ, రిజిస్ట్రారు గారికి పంపాలి.

యస్. వెంకటసుబ్బారావు,
కరస్పాండెంటు.
పి. బి. ఎస్. కాలేజి కమిటీ, నిడుబ్రోలు.

నోటీసు

శ్రీ డాక్టరు కె. హనుమంతరావుగారికి మీరు ఒంగోలుతాలూకా టంగుటూరు గ్రామంలో L. F. మెడికలు ఆఫీసరుగా నుంటూ, సదరు గ్రామంలో బాయింటినిబాడుగకుతీసికొనియుండిరి. తరువాత మీరు పనిలోనుండి నిలిపివేయబడి ఇంటిని (abandon) చేసి విడిచిపెట్టి పోయి 1-10-55 నుండి బాడుగ యివ్వలేదు. మీ అడ్రసుకూడా మీరు తెలుపలేదు. ఇల్లు చాలా పాడైపోయినది. సదరు యింటిలో తూర్పుతట్టు నా స్వాధీనంలో నుండు గదిలో నా సామానులు తీసికొనుటకు వీలు లేకుండా మీరు చేసినందున మీకు రిజస్టరు నోటీసు 21-5-56 తేదీన యివ్వబడినది. మీరు రానందున టంగుటూరు గ్రామంలో పంచాయితీబోర్డు ప్రెసిడెంటు వగైరా పెద్దమనుష్యుల సమక్షంలో యింటి వాకిండ్లు తెరిపించి తనిఖీ చేయించి మీ సామానులు ఒక గదిలో పెట్టించి పట్టి వ్రాయించి పెద్దమనుష్యులు తాళం వేయించి తాళంచెయి పంచాయితీదార్లలో ఒకరగు శ్రీ పోతుల వెంకయ్యగారివద్ద వుంచివారు. కనుక మీరు వెంటనే మీ సామానులను తీసుకొని పోవలసినది. వాకు చెల్లించవలసిన బాడుగ చెల్లించవలసినది. లేనియెడల మీపైన వ్యాజ్యం దాఖలుచేయబడును.

జె. పిద్దయ్య, టంగుటూరు, 7.6.56.

ధరలపట్టి

శిల్కుమీద ఆసలు జరీ. కకి 1200, 1600, 1800, 2200, 2400, 2700 బ్లూ ఇంజిన్ (బి. ఎల్.) రకము ... రు. 60/-
,, రెడ్ ఇంజిన్ (లేక ఆర్. ఎల్. రకం) రు. 62/-
,, రెడ్ ఇంజిన్ స్పెషల్ రకం రు. 64/-
,, రెడ్ ఇంజిన్ డైమండ్ రకం రు. 67/-
శిల్కు మీద మటరకం జరీ 3000 గజాలు.
గణపతి రు. 30/-
,, స్పెషల్ గణపతి రు. 32/-
,, డైమండ్ రకం రు. 35/-
శిల్కు మీద వకిలీ జరీ 3000 గజాలు.
,, పౌడర్ రకం రు. 19/-
,, ఆర్టు శిల్కు 1800 గజాలు రు. 7/-
,, ,, 2000 ,, రు. 8/8
,, ,, 2200 ,, రు. 9/8
,, ,, 2400 ,, రు. 12/8

ఇవి 20% నుండి 21 తులాలతూకం గల మార్కుకు సేటి ధరలు. సామ్మా చెల్లించదనిచో సెట్ రేట్లు. సూరత్ లో డెలివరీ యివ్వబడును. పై రేట్లు మారవచ్చును. 5 మార్కులతూకం తక్కువ లేకుండా తీసికొన్న పోస్టేజి ఉచితం. ఒకదఫా తెప్పించిచూడండి. వివరములకు:

M/s Mohanlal Nagindas&Bros
Begampura, Bhulamodis
Chakla, SURAT.
Branch : Jumma Masjid Road
Bangalore City
(మోహన్‌లాల్ నగిన్‌దాస్ & బ్రదర్స్, బీగంపారా, భులామోడిస్ చక్ల, సూరత్ బ్రాంచి : జుమ్మామసీదురోడ్డు, బెంగుళూరు సిటీ)

పంచాయితీల ఎన్నికలు

యలమంచిలి తాలూకా

యలమంచిలి, జూన్ 12: యలమంచిలితాలూకా పంచాయితీ ఎన్నికలు పంచాయితీ ఆఫీసర్ శ్రీ ఎస్. సీతారామయ్య నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయితీలకు యీ దిగువ వారు ఎన్నికైనారు.

పంచదార్ల

జల్లూరు నూకాలు (హరిజన). చిన్న సన్యాసి నాయుడు, చిన్న జోగన్న, పట్టిపం రామనాయుడు, అప్పికొండ శ్రీరాములు, గులగాపు జోగారావు, లంకతాతి, చిన్న వెంకటస్వామి.

హరిపాలెం

గాలి అప్పన్న (హరిజన) కొంగ్రేసుల అప్పలనాయుడు, కొంగ్రేసుల బాపునాయుడు, మారిశెట్టి కృష్ణమ్మ, మారిశెట్టి సీతారాముడు, శిరగడం పరశురాముడు, కొంగ్రేసుల సన్యాసి నాయుడు.

యర్రవరం

(హరిజన) కోనపల్లి పెంటడు, అప్పికొండ తాతయ్య, గంగిరెడ్డి సన్యాసి నాయుడు, గంగిరెడి రమణ, సిర్నపల్లి చిన్నోడు, మామిడి సత్యనారాయణ, గంగిరెడ్డి జోసనాయుడు.

నామవరం

రజాల యర్రయ్య (హరిజన), పరం దాసు చెల్లయ్య పక్కుర్తి జోగి, పేళ్ల వెంకటకృష్ణంరాజు, పరం దాసు నూకయ్య, కోడ అప్పారావు అంగరాజు రామరాజు, గణసాల తాతిబ్బాయి.

అరట్లకోట

దూలపల్లి సుబ్బయ్య, కట్టా నూకయ్య, తుమ్మల నారాయణదాసు, తూము అప్పారావు, వేముల సత్యం పులగపూడి తిలుపులు, సులకాసీమ్మలు.

జంపపాలెం

గుంట్ల చిన్న అప్పన్న (హరిజన) వెలగా అప్పలనాయుడు, పిల్లా సన్యాసి రాపేట్టి అప్పయ్యనాయుడు, శిలపర శెట్టి పెదనారాయణ, వేగి ఆదినారాయణ, వేగి కన్నంనాయుడు.

ఇరగవరం

తణుకుతాలూకా ఇరగవరం పంచాయితీకి, యీదిగువవారు ఎన్నికైనారు.

శ్రీయుతులు పాలా వీరాస్వామి, మేదూరి మాచేశ్వరశాస్త్రి, ఆకెటి సత్యనారాయణమూర్తి, గుత్తుల ఎర్రప్ప శెట్టి, కట్టా వరసింహం, గగసాల ముసలయ్య, మేడిపాటి వెంకటరెడ్డి, కొప్పిశెట్టి కనకన్న.

చోడవరం

తాళ్ళపాలెం తాలూకా చోడవరం పంచాయితీకి యీదిగువ వారు పోటీలేకుండా ఎన్నికైనారు.

శ్రీయుతులు అలపాటి రామన్న, కంతామని శ్రీమన్నారాయణ, నుద్దు అప్పారావు, చొడిసాని సుబ్బారావు, తుంటా అప్పన్న, డొంకిని రత్తియ్య, పెదముత్తి సామ్యుయేలు, బోడ సాములు.

కవిర

ఇచ్ఛాపురంతాలూకా కవిర గ్రామపంచాయితీకి యీదిగువవారు ఎన్నికైనారు.

శ్రీయుతులు చెందాళం దళరథరామమూర్తి, అరంగి బలరామమూర్తి, దున్న కృష్ణమ్మ, చెందాళం సీతారామమూర్తి బల్లెడ శ్రీరాములు, చెందాళం వెంకటప్ప, గొండ్యాల చంద్రయ్య, చెందాళం లచ్చయ్య, మహానాయక గురుసాధం.

దగ్గుదుర్రు

కాకినాడతాలూకా దగ్గుదుర్రు గ్రామపంచాయితీకి, యీదిగువ వారు పోటీలేకుండా ఎన్నికైనారు.

శ్రీయుతులు పాపంపెట్టి గన్నెయ్య, పాలుగుమాట ముపలయ్య, కుడుపూడి వెంకటరెడ్డి, రేమళ్ల తిరుపతిరావు, మంతెన సత్యనారాయణరాజు, కంచుమర్తి రమణయ్య, పైడికొండల వెంకటరాజు, దంగేటి గనిరాజు.

తణుకుతాలూకా మల్లేశ్వరం

మల్లేశ్వరం గ్రామపంచాయితీకి యీదిగువ వారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు. శ్రీయుతులు కోటిపల్లిమల్లయ్య, పాములపర్తి రామన్న, కోటిపల్లి వెంకటరత్నం, పంకు తాతాలు అనే మాణిక్యాలు, గడుగొయ్యల రామారావు, మారుమొగం వెంకటరత్నం, రావిసీతయ్య (రిజర్వు.)

పిట్టలవేమవరం

పిట్టలవేమవరం గ్రామ పంచాయితీకి యీ దిగువ వారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు. శ్రీయుతులు దేవరపు వెంకట్రాయుడు, కొప్పూరి వెంకటరామకృష్ణారెడ్డి, కుడుపూడి ఆంజనేయులు, మండ సూర్యనారాయణరెడ్డి, మండ వెంకటరెడ్డి, భూపతిరాజు సత్యనారాయణరాజు, మర్రి వెంకటరత్నం, అర్థల వెంకటరావు (రిజర్వు).

కొప్పర్రు

నరసాపురం, జూన్ 12: కొప్పర్రు పంచాయితీకి యీ దిగువవారు ఎన్నికైనారు. శ్రీ పోలిశెట్టి శేషావతారం, శ్రీ బోడుపాటి కృష్ణానందం, శ్రీ పిట్టా సూర్యప్రకాశరావు, శ్రీ తిణుకు పెద్దబ్బాయి, శ్రీ పాలపర్తి సాహెబ్, శ్రీ చోడదాశి వెంకన్న, శ్రీ కడలి శ్రీరాములు, శ్రీ నిడదవోలు సూర్యనారాయణ.

రాష్ట్ర వార్తలు

బందరు

జిల్లా విద్యా సంఘ మాజీ కార్యదర్శి శ్రీ కె. వి. ఆర్. శర్మ హైదరాబాదులో తమ పర్యటనను కొనసాగించేందుకు వెళ్లి నందర్భములో కిడ్నీలు సభ జరిగింది. శ్రీ వాసుదేవశాస్త్రి, శ్రీ ఆర్. అచ్యుతరామయ్య, శ్రీ ఇ. రామచంద్రమూర్తి, శ్రీ కె. కె. ప్రసాద్ ప్రసంగించారు.

చీరాలవారిపేట

కిందటి నెల 16 నుంచి 20 వ తేదీ వరకూ శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పంచాహ్నిక కళ్యాణ ఆరాధనామహోత్సవాలు జరిగినవి. సహస్ర నామార్చన, ఏకాహం, పాటకచేరీలు, హరికథలు మొదలైనవి కూడా జరిగినవి.

పెద్దాపురం

బాద్ధసంస్కృతిక సమితి యీ నెల 5, 6, తేదీలలో బౌద్ధ సభలు జరిపింది. శ్రీ కేశవరావు కొమరాజు అధ్యక్షతన వహించారు. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బుద్ధుని జీవితవిశేషాలు వివరించారు. నేటి ప్రపంచానికి బౌద్ధమే శరణ్యమన్నారు. శ్రీ చెరన వీరభద్రరావు వందనసమర్పించారు.

తెనాలి

లజపతిరాయ్, మెమోరియల్ క్లబ్ సభ్యుల సాంవత్సరిక సమావేశం జూన్ 8 న శ్రీ పరుచూరి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ దిగువకలవారు నూతన పాలకవర్గంగా ఎన్నికయినారు. అధ్యక్షులు: శ్రీ జంపాల శ్యామసుందరం ప్రసాద్ ఉపాధ్యక్షులు శ్రీ కోగంటి ధనంజయరావు కృష్ణయ్య, కార్యదర్శి శ్రీ అంబా అహోబలరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ వన్నపనేని సుబ్బారావు సభ్యులు: కాళమూరి జనార్దనరావు, బి. కనకసుందరశర్మ, ఆలపర్తి రాధాకృష్ణమూర్తి, చెరుకూరి వెంకటేశ్వరరావు, కన్నెగంటి సీతారామయ్య.

విజయవాడలో ఆంధ్రరత్న జయంతి

విజయవాడ, జూన్ 18: "ఆంధ్రరత్న" శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 68 వ జయంతిని ఆంధ్ర సోషల్ వెల్ఫేర్ లీగ్ రామమోహన మందిరంలో జరిపారు. శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి అధ్యక్షతన వహించారు. శ్రీ శాండవ కృష్ణ, శ్రీ మాడభూషి వెంకటాచారి మాట్లాడారు. శ్రీ గుడిపాటి సాంబయ్య, చిరంజీవి బాబాపుండరి "ఆంధ్రరత్న" రచించిన చాటువులు పాడారు.

శ్రీ పింగళి వెంకటసుబ్బారావు, తాము "ఆంధ్రరత్న"పై వ్రాసిన గీతాలు గానంచేశారు. (స్వ. వి.)

యద్దనపూడి రామబ్రహ్మం గారికి పుత్రవియోగం

విజయవాడ, జూన్ 18: శ్రీ వెంకటేశ్వర కైక్ ఇన్‌స్టిట్యూట్ యజమాని శ్రీ యద్దనపూడి వెంకటేశ్వర శర్మ(24) జూన్ 5 సాయంత్రం స్వర్గస్థులైనరని తెలియజేయటానికి విచారిస్తున్నాము.

వీరు శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం జ్యేష్ఠకుమారులు. శ్రీ రామబ్రహ్మం, స్వీడన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ రోడ్డురవాణా మహాసభలకు గతి నెలలో వెళ్ళారు.

శ్రీ శర్మ మృతికి సంతాపసూచకంగా మరుసటిరోజున పట్టణంలోని కైక్ ఇన్‌స్టిట్యూట్ లన్నిటినీ మూసివేశారు.

భీమవరంలో అగ్నిప్రమాదం

భీమవరం, జూన్ 18: నిన్న ఉదయం, ఈ పట్టణ మధ్యప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక ఇల్లు పూర్తిగా తగులబడిపోయింది. కొన్ని కరెన్సీ నోట్లు, రూపాయి నాణెములు కూడా మంటలపాలైనాయి.

ఆ సమీపంలో ఉన్న కూలి జనం వెంటనే వచ్చి మంటలు చల్లార్చారు.

శ్రీకాకుళంలో అగ్నిప్రమాదం

శ్రీకాకుళం, జూన్ 12: నిన్న ఉదయం 10 గంటలవేళ యిక్కడ అగ్నిప్రమాదంవల్ల 18 ఇళ్లు తగులబడిపోయినవి. సుమారు రు 8 వేల ఆస్తి నష్టమైందని అంచనా.

అగ్నిమాపకదళం సహాయోద్యోగి, తమ దళంతో వెళ్లి మంటలు ఆర్పారు.

కలెక్టరు శ్రీ సత్యనారాయణ, ఆర్. డి. ఓ. గంగరాజు, నిర్వాసులకు, ఇళ్లు తిరిగి కట్టుకుటకే నిమిత్తం కుటుంబానికి రు 30/- లచొ॥న యిచ్చారు.

సేవాసంఘం (రెడ్ క్రాస్ సర్వీసు) వారు, బాధితులకు ఒకపూట అన్నదానంచేశారు.

డా॥ నాగేశ్వరరావు పుత్రికల వివాహం

స్థానిక సంస్థల మంత్రి డా॥ ఎ. బి. నాగేశ్వరరావు తన కుమార్తెలైన సౌ॥ వెంకట సూర్యమ్మను చి. వెంకట హనుమంతరావుకు,

జమీందార్ల రద్దు విచారణ సంఘ కార్యక్రమం

విజయనగరం, జూన్ 13: జమీందార్ల రద్దు విచారణ సంఘం జూలైనెలలో, యీ దిగువ ప్రదేశాలలో విచారణ జరుపుతారు.

విజయనగరం: 2 3 4 9 10 20 23 24 30 31.

శ్రీకాకుళం: 6 7 17 18.

కాకినాడ: 12 13 26 27.

కాశీలో భిక్షువులు

కాశీ, జూన్ 9: రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి పురపాలక సంఘం సేకరించిన లెక్కల ప్రకారం నగరంలో 4027 మంది భిక్షువులున్నారు. అనాథ భిక్షువుల సంఖ్య 8271 పూర్తిగా పోషణ కోరిన మగవారి సంఖ్య 1534 స్త్రీల సంఖ్య 1512. ఆర్థిక సహాయం కోరినవారి సంఖ్య 16 మరు పురుషులు 97 మంది స్త్రీలు.

ఆంధ్రలో ఫలపుష్ప పరిశ్రమ

ధనసహాయానికై కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

కర్నూలు, జూన్ 19: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఫలపుష్ప పరిశ్రమకు కేటాయించిన 9 కోట్లలో ఎక్కువ భాగం, ఆంధ్రకు యివ్వాలని, ఆంధ్రరాష్ట్రం పండ్లతోటలు, పూలతోటలు పెంచేవారి సంఘ సమావేశంలో కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

మామిడి, నారింజ తోటలు, ఆంట్లు, కొబ్బరి పెంచే పనాలు, సహకార పద్ధతిన / కోదూరు, విజయనగరంలో పెంచుటకు తీర్మానించారు. మామిడి, నారింజ, నిమ్మపండ్లను, ఉత్పత్తి కేంద్రాలనుండి చెడిపోకుండా దూర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి, "రిఫ్రిజిరేటర్" వాగన్లను సమకూర్చాలని, రెల్వేమంత్రిత్వ శాఖను అర్థించుటకు తీర్మానించారు

పశువు, ఉలిపాయలు, పండు, విక్రయాన్ని, సహకారపద్ధతిన విక్రయించడానికి సహకార మార్కెటింగ్ సంఘాన్ని యేర్పాటుచేసే నిమిత్తం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఫలపుష్ప పరిశ్రమకు కేటాయించిన 9 కోట్లలో ఎక్కువ భాగం ఆంధ్రకు కేటాయించాలని ప్రజలలో పండ్లంగేసే ఎక్కువ అభిరుచి కలుగడానికి ప్రచారం చేసే నిమిత్తం ఆంధ్ర ఫలపుష్ప సంఘానికి సాలీనా రు 5 వేలు యివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

ఈ సంఘ అధ్యక్షుడు శ్రీ పి. పార్థసారథి యీ తీర్మానాలను రాష్ట్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తెచ్చి, అవసరమైన సహాయం చేయవలసిందిగా అడిగారు

శివ వార్షిక సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను పురస్కరించుకొని, కోదూరు, విజయవాడ, రాజమండ్రి, విజయనగరములలో, పండ్లు నిల్వచేయడానికి సహకార పద్ధతిన, "పండ్లనిల్వ యంత్రాలను" యేర్పాటు చేయడానికి ప్రయత్నించబడుతున్నదని, శ్రీ పార్థసారథి పత్రికా విలేకరులతో చెప్పారు

సంతపేట పాఠశాలను రద్దు చేయరు

చిత్తూరు, జూన్ 12 సంతపేటలోని మాధ్యమిక పాఠశాలను రద్దుచేయాలనే సంకల్పాన్ని పురపాలక సంఘం విరమించుకొన్నది

నిన్న ఉపాధ్యక్షుడు శ్రీ లోకనాథారావు ఆ పాఠశాలను రద్దు చేయాలని లోగడ పురపాలక సంఘం అమోదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకొని, పాఠశాలను యథాప్రకారం కొనసాగించాలని తీర్మానం ప్రతిపాదించారు శ్రీ సి. వి. శ్రీనివాస మొదలియార్ బలపరచారు అనుకూలంగా 8 మంది ప్రతికూలంగా 7 మంది ఓటు చేసి తీర్మానం వెగించారు

విజయవాడలో పేదలకు అన్న వస్త్రాల దానం

విజయవాడ, జూన్ 12 కాళేశ్వరరావు మార్కెట్ రెడీమేడ్ బట్టల సంఘం వార్షికోత్సవ సందర్భమున 10వ తేదీన, శాసనసభ్యులు శ్రీ ఎం. చిట్టిబాబు జాతీయ జండా ప్రతిష్ఠించారు గౌరవ మేజిస్ట్రేటు ఎన్. చిన్నపద్మనాభం అధ్యక్షత, సంఘపాలకులు శ్రీ బి. పెద్దయ్య (అధ్యక్షులు) శ్రీ పి. కొంతయ్య (కార్యదర్శి) శ్రీ కె. సత్యనారాయణ (కోశాధికారి) శ్రీ బి. కామరాజు, ఎన్. రాఘవులు. అబ్దుల్ రజాక్, షేక్ మొహిద్దీన్, షేక్ అక్బరు అలీ, కె. గోవిందు మొదలగు వారిచే 500 మందికి దీపకు అన్నదానం చేశారు. (స్వ. వి.)

సహకార సంస్థలకు సంబంధించిన శాసనాలు

న్యూఢిల్లీ, జూన్ 11: సహకార సంఘాల నిర్వహణకు సంబంధించిన శాసనాలను సరళీకరించి, సమన్వయపరచడానికి కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. టి. రాజా, అధ్యక్షతన కేంద్ర నియమించిన సంఘం లో సభ్యుల పేరు: శ్రీ ఎస్. కె. హీరానందాని, శ్రీ జె. సి. ఠక్కన, శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు (సహకార సంస్థల రిజిస్ట్రార్, ఆంధ్ర), శ్రీ ఎస్. ఎస్. పూరి, వి. ఎ. ఎస్ (సహకార సంస్థల డెప్యూటీ రిజిస్ట్రార్ పంజాబు), శ్రీ ఎస్. డి. భార్గవ (సహకార సలహాదారు, కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ) ఈయన కార్యదర్శిగా కూడా పనిచేస్తారు.

వీరు త్వరలో నే ఒక ప్రశ్నావళిని తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వాలకూ సహకార సంస్థలకూ, సహకారోద్యమంతో సంబంధంగల ప్రముఖులకూ పంపుతారు. వీరు అడగు శాసనాలలోని వెదికను ప్రభుత్వానికి అందజేయాలి.

వి. ఆర్. శివరామన్

మద్రాసు, జూన్ 13: మెసర్స్ మద్రాసు ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజరు శ్రీ వి. ఆర్. శివరామన్ గారు యీ నెల 14 వ తేదీన మద్రాసునుండి విమానంలో బయలుదేరి బొంబాయి మీదుగా ఇంగ్లాండుకు 8 నెలలు పర్యటనకు విచ్చేయనున్నారు.

కృష్ణంపల్లి ప్రజలచే పాఠశాల నిర్మాణం

గ్రామస్తుల-సహకార కృషికి శ్రీ దాతార్ అభినందన

ప్రొద్దుటూరు, జూన్ 12: ఈ తాలూకా కృష్ణంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనానికి దేవాదాయశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ యీనెల 9 వ ప్రారంభించి చేస్తూ గ్రామస్థులు పరిసర గ్రామాల ప్రజలు సహకరించి యీ భవనం నిర్మించుకున్నందుకు అభినందించారు.

కమలాపురం తిరుపతి మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు మంత్రి సమాధానమిస్తూ పూర్వం ప్రజల మీద విధానికి ఢిల్లీ అందుబాటులో వుండేది కాదనీ, యిప్పుడు చాలా దగ్గర గా వుంటోందనీ చెప్పారు శ్రీ వినోబాజీ ఉద్యమానికి చేయూత నివ్వవలసిందిగా కోరారు ప్రభుత్వోద్యోగుల దృక్పథం కూడా మారిందన్నారు ప్రజాసేవకులవలె వారిప్పుడు వ్యవహరిస్తున్నారని శ్రీ దాతార్ చెప్పారు

ప్రభుత్వమి చేగతంత్యాలు

హరిజనుల 13

కడప, జూన్ గురువారం పేరూరాడలో యీ నెల 9 వ జరగిన సభలో శ్రీ దాతార్ ప్రసంగిస్తూ ప్రభుత్వం వివిధరంగాలలో కలిగిస్తున్న సౌకర్యాలను హరిజనులు వినియోగించుకోవాలని కోరారు.

మంత్రికి శ్రీ మహమద్ రహీంతుల్లా స్వాగతమిచ్చారు పురపాలక సంఘం క్రింద తిరగటి సిబ్బంది గృహనిర్మాణానికి అభ్యర్థించిన గ్రాంటును కేంద్ర ప్రభుత్వం త్రోసి పుచ్చినందుకు విచారం వెల్లడించారు

శ్రీ దాతార్ మాట్లాడుతూ హరిజనుల స్థితిగతుల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని సమీక్షించారు. గత మూడేళ్లలోను కేంద్ర ప్రభుత్వం వీరి కోసం రు 8 కోటు ఖర్చు చేసిందనీ, ద్వితీయ ప్రణాళిక ముగిసేలోగా మరో రు 10 కోట్లు ఖర్చు చేయదలచిందనీ తెలిపారు. గ్రామాలలో యింకా అస్పృశ్యత వున్నదనీ, దానిని పరిష్కరించేందుకు ప్రజలు, స్థానిక సంస్థలు సహకరించాలనీ కోరారు.

శ్రీ వై. పెంచలయ్య వందన మర్పించారు.

పోలీసులు కళలకు దూరంలేదు

తిరుపతి, జూన్ 12: కేంద్ర దేవాదాయశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఎన్. దాతార్ రాక సందర్భంలో గతరాత్రి చిత్తూరు జిల్లా పోలీసుశాఖ ఒక ప్రదర్శన ఏర్పాటు చేసింది. నాటికలు, వినోద ప్రదర్శనలు నిర్వహించారు.

శ్రీ దాతార్ మాట్లాడుతూ, యీ ప్రదర్శనలను చూసినవారెవరూ కలలకు, పోలీసులకు లెక్క లేనంత దూరం వున్నదని ఇక భావించరన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, కేవలం శాసనాలు, లాఠీలు వీటితోనే అసమానం పరిమితమవుతూ వుంటారనీ వీటికి కళాత్మకత్వం, లలితకళలపట్ల అభిరుచి లేదని అనుకోవడం తప్పనీ శ్రీ దాతార్ చెప్పారు. శాంతి భద్రతల సాధన పోలీసుల ముఖ్యకర్తవ్యమని అంగీకరించక తప్పదన్నారు. గ్వాలియర్ లో ఇటువంటి ప్రదర్శనలనే ఇదివరలే ఏర్పాటు చేశారనీ, వీటిని అంతా అభినందించారనీ చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు సేవకులమన్న భావాన్ని పోలీసులలో కలిగించడానికి కేంద్రం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. శ్రీ యం. యల్. శ్యామన్ వందన మర్పించారు.

వెనుకబడిన జాతులు: సముద్ధరణకు త్వరలో బిల్లు

వెనుకబడిన జాతుల స్థితిగతుల విచారణ సంఘ నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, పార్లమెంటు వచ్చే వర్షాకాలంలో ఒక బిల్లు ప్రవేశపెట్టాలనుకుంటున్నామనీ, కేంద్ర దేవాదాయశాఖ ఉపమంత్రి శ్రీ వి. యన్. దాతార్ యీ ఉదయం జిల్లా పెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. పార్థసారథి సమర్పించిన వినతిపత్రానికి సమాధానంగా తెలియజేశారు.

తిరుపతి ఘోరం అస్పృశ్యాత నివారణయిన యీ పథకం శ్రీ ఇ. మునుస్వామి నాయుడు అధ్యక్షతన జరిగింది. శ్రీ యం. బలరామ రెడ్డి స్వాగతమిచ్చారు

శ్రీ పార్థసారథి తమ వినతిపత్రంలో ప్రభుత్వం నిజమైన వెనుకబడిన జాతుల సంఖ్య వివరాలు సేకరించాలనీ, సాంఘిక, వైద్య, ఇంజనీరింగు, ఆదితర ఉన్నత విద్యలకు మాత్రమే అట్టి వారికి ఉపకార వేతనాలు ప్రసాదించాలనీ కోరారు.

శ్రీ దాతార్ సమాధానమిస్తూ మనదేశం యిప్పుడిప్పుడే పైకి వస్తున్న ప్రజాస్వామిక వ్యవస్థయని గుర్తించాలన్నారు యాత్రికులను గౌరవంగా చూసేబాధ్యత దేవస్థానంది మాత్రమే కాదనీ, పౌరుల బాధ్యత కూడాననీ చెప్పారు వారికన్ని సౌకర్యాలు కలిగించాలని కోరారు పట్టణపారిశుధ్యం విషయంలో ప్రజలు, పురపాలక సంఘం, రాష్ట్రప్రభుత్వంకూడా శ్రద్ధ వహించాలని సూచించారు విద్యారంగంలో కూడా తిరుపతి పరిశ్రాభివృద్ధి చెందుతున్నందుకు హర్షం ప్రకటించారు

వెనుకబడిన జాతులనుగురించి ప్రస్తావిస్తూ సమాజంలో కొందరు అవిధంగా వుండటం మన దురదృష్టమన్నారు రాష్ట్రాలేగాక కేంద్రంకూడా వీరిపట్ల శ్రద్ధ తీసుకుని ఒక విచారణ సంఘాన్ని నియమించిందనీ, వారి నివేదికను పరిశీలిస్తున్నామనీ తెలిపారు వచ్చే పార్లమెంటుసమావేశంలో ఇందుకు సంబంధించిన బిలును ప్రవేశపెట్టే యోచన కలదన్నారు వెనుకబడిన జాతులకు సంబంధించిన వారనీ, పేదవారనీ, ధృవపత్రాలు ఇవ్వడంలో ఏవయినా అవకతవకలు జరిగితే తమదృష్టికి తీసుకురమ్మని చెప్పారు సితిగతులు అభివృద్ధి చెందేవరకు వారికి సౌకర్యాలుంటాయని, వారుకూడా సమాజంలో ఇతరులతోపాటు సమాన స్థితికి వచ్చేస్తున్నారనీ చెప్పారు భారత ప్రభుత్వ కృషిని వివరించారు ప్రతిదానికీ శాసనాలు చేయడం సరియైన విధానం కాదనీ, పైగా యిలాచేస్తే యిబ్బందులు లెక్కకు వస్తున్నాయనీ, న్యాయవాదులు ఫిర్యాదు చేస్తున్నారనీ చెప్పారు

శ్రీ పి. మునిరెడ్డి వందనమర్పించారు

అభివృద్ధి సూచనలు వివరించండి.

చిత్తూరు, జూన్ 12 తిరుపతినుంచి శ్రీ దాతార్ యీ ఉదయం వచ్చారు రహదారి బంగళాదగ్గర అధికార అనధికార ప్రముఖులు, స్వాగతమిచ్చారు

విశ్రాంతి తీసుకున్న తరువాత వారి జన సంఘ కార్యదర్శి శ్రీ రామస్వామి అయ్యంగారు వినతిపత్రం సమర్పించారు.

శ్రీ దాతార్ సమాధానమిస్తూ హరిజన అభివృద్ధి కార్యకలాపాల అమలుకై రాష్ట్రప్రభుత్వాన్నే తిరుగు కోరుతూ వుండాలని కేంద్ర ప్రభుత్వం కూడా తగు సహాయం చేస్తుందని చెప్పారు.

తరువాత కాంగ్రెస్ భవనంలో కాంగ్రెసు సేవకుల సమావేశంలో మాట్లాడుతూ వినోబాజీ ఉద్యమాన్ని ప్రచారం చేస్తున్న శ్రీమతి సుశీలా నయ్యరుకు తగు సౌకర్యాలు కలిగించి సహకారంయివ్వాలని కాంగ్రెసు సేవకులను కోరారు. జాతీయ ప్రభుత్వం అమలు జరిపే అభివృద్ధి ప్రణాళికల గురించి గ్రామీణులకు వివరించాలని కోరారు. కాంగ్రెసు ప్రతిష్ఠను యినుమడింపజేయాలని పురోబోధించారు.

సమావేశంలో శ్రీమతి సుశీలా నయ్యరు పాల్గొన్నారు.

బాపట్ల వ్యవసాయ కళాశాల

ఒక సవరణ

మదరాసు, జూన్ 13. నిన్న ఆంధ్ర పత్రికలో బాపట్ల కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను యీ సంవత్సరంనుంచీ పెంచినట్లు ప్రచురించాము. ఈవిధంగా విద్యార్థులసంఖ్యను పెంచటానికి రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానుమతిని అభ్యర్థించిందని వ్యవసాయశాఖ డైరెక్టరు తెలుపుతున్నారు.

పీర మండలంలో టెలిగ్రాఫ్ కార్యాలయం

కర్నూలు, జూన్ 12: శ్రీకాకుళం జిల్లా పీరమండలంలో యీ నెల 8 వ తేదీ నుంచి టెలిగ్రాఫ్ కార్యాలయం యేర్పాటు చేశారు.

ప్రాథమిక పాఠ్య పుస్తకాల నిర్ణయం

సిఫార్సులు చేసేందుకు ఉప సంఘం ఏర్పాటు

కర్నూలు, జూన్ 18: జిల్లా బోర్డులు, పురపాలక సంఘాలు నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతినుంచి, 5 వ తరగతి వరకూ, ప్రవేశపెట్టే నిమిత్తం, ఆయా పాఠ్య విషయాలలో పాఠ్య పుస్తకాలను సిఫార్సు చేసేందుకు ప్రభుత్వం ఒక ఉప సంఘాన్ని నియమించడానికి నిశ్చయించింది.

ఆమోదం పొందిన జాబితాలోని పుస్తకాలనే, ప్రాంతాల వారీగా, యీ ఉపసంఘం సిఫార్సు చేయాలని ప్రభుత్వం కోరింది.

పాఠ్య పుస్తకాల ప్రచురణ విషయమై, లోగడ నియమించిన సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుపుతూ, ప్రభుత్వం యీ దిగువ ప్రకటన జారీ చేసింది

రాష్ట్ర పునర్నిర్మాణం జరిగే యీ లోపుగా, ఆమోదంపొందిన జాబితాలోని పాఠ్య పుస్తకాలను పరిశీలించి, ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి, ఒక ఉపసంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది ఆయా పాఠ్య విషయాలకు, ప్రభుత్వం నిర్ణయించదగిన పాఠ్యపుస్తకాలను, ఈ ఉపసంఘం సూచిస్తుంది ఆయా ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని, ఒకటవ తరగతి మొదలు 5 వ తరగతివరకు, జిల్లాబోర్డులు, పురపాలక సంఘాలు నడిపే ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టే పాఠ్య పుస్తకాలను మాత్రమే, యీ ఉపసంఘం సూచింపవలసి ఉంటుంది

పుస్తక ప్రచురణ కర్తలకు సూచన

పుస్తక ప్రచురణకర్తలు, 1956 సెప్టెంబరు 18 లో పుగా, ఒక్కొక్క పుస్తకానికి రు 100 లు పరిశీలనరుసుం చెలించి చలానాతోపాటు ప్రభుత్వ పరీక్షకు సమీక్షనరుకు దరఖాస్తులు పంపుకోవచ్చు ఈ సదుపాయం వాపసుకాదు

ప్రభుత్వం నిర్ణయించిన పుస్తకాలు ఒక్కొక్క జిల్లాలో, కనీసం ఒక సంవత్సరంపాటు అమలులో ఉంటవని, ప్రచురణకర్తలకు యింగుమూలంగా తెలియజేయడమవుతున్నది ప్రభుత్వం నిర్ణయించిన పుస్తకాలను ప్రచురించదలచిన వారు, పుస్తకం ఖరీదులో నూటికి 15 వంతులు, జూన్ 30 వరకూ ఆ యా తరగతులలో చేరే విద్యార్థుల సంఖ్యను ఆధారంగా తీసుకొని, ప్రభుత్వానికి చెల్లించేటట్లుగా, విద్యాశాఖ డైరెక్టరుతో ఒడంబడిక కుదుర్చుకోవాలి ఈ ఒడంబడిక కుదుర్చుకోనే చివ్వడం, ఒక్కొక్క పుస్తకానికి, 2000 కాపీలూ గట్టాలి మిగతా సామ్మ డిమాండు నోటీసు అందిన నెలరోజులలోగా చెలించాలి అలా చెల్లించనిచో నూటికి సంవత్సరానికి రు 9 వడ్డీ చెల్లించాలి

ఏ యే పుస్తకాలను ప్రభుత్వం నిర్ణయించినదీ, 1957 జనవరి నెలాఖరుకల్లా, ప్రచురణ కర్తలకు తెలుపబడుతుంది 1957 మే 15 తేదీకల్లా, అమ్మకానికి ప్రచురణకర్తలు, పుస్తకాలను సిద్ధం చేయాలి

ఈ పథకంపై యే వైనా అభిప్రాయాలు, సూచనలు తెలపదలచుకొన్నవారు, యీ నెలాఖరులో, విద్యాశాఖ డైరెక్టరు (ఆంధ్ర) మద్రాసు. చిరునామాకు వ్రాసుకోవచ్చు.

పంచాయతీల పద్దుల తనిఖీ

అదనపు సిబ్బంది ఏర్పాటు

కర్నూలు, జూన్ 13: లోకల్ ఫండ్ ఆడిట్ సిబ్బందితో, పంచాయతీల జమాఖర్చు లెక్కలను తనిఖీ (ఆడిట్) చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వమేర్పాటుచేస్తున్నది. కొంత అదనపు సిబ్బందిని కూడా నియమిస్తున్నది. ఇందుకు సాలీనా రు. 20 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

పంచాయతీల జమాఖర్చు లెక్కలను తనిఖీ చేసినందుకు అయ్యే ఖర్చును పంచాయతీలనుండి రుసుంరూపేణా రాబట్టుటకు గాను, ప్రభుత్వం, పంచాయతీ పద్దుల్ని సవరించదలచింది బిల్లు ముసాయిదా తయారవుతున్నది. వచ్చే శాసనసభ సమావేశంలో ప్రతిపాదింపబడుతుంది. ఆడిట్ రుసుం, పురపాలక సంఘాలనుండి సమూలనే స్తున్నట్లే, రాబడిలో నూటికి 1 8.0 వసూలు చేస్తారు.

లోకల్ ఫండ్ ఆడిట్ సిబ్బంది యింతిమటుకు, పురపాలక సంఘాలు, జిల్లాబోర్డులు, రహదారిశాఖ, జమాఖర్చు లెక్కలను తనిఖీచేస్తున్నారు. పంచాయతీల లెక్కలను జిల్లా పంచాయతీ ఉద్యోగులే తనిఖీ చేస్తున్నారు. అయితే యీ తనిఖీ పరిపాలనా సంబంధమైన తనిఖీగానే ఉండడం వల్ల, యింగుకు వీరు చాలని ప్రభుత్వం భావించింది.

పంచాయతీల లెక్కల తనిఖీ 12 నుంచి జిల్లా ఆడిట్ ఇన్‌స్పెక్టర్లను ప్రభుత్వం నియమిస్తుంది.

ఓం తత్ సత్

కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రత్యేకగాంచిన సేహ, కుష్ఠుగలవారికి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడు వారికును మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి.

వజ్రమేహ, పద్మమేహ, పొంబల, మేహరణములు, తిమిర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిల్లకారికము, మూత్రవ్యాధులు, వాతము, గుల్మము, శెజువు, ఉష్ణం గ్రంధి కాఠిన్యతలు మంగా రోగములకు సంగతి దురద వీర్యక్షయం మూలవ్యాధి మలబద్ధకము మొదగు అన్ని రకముల దీర్ఘవ్యాధులను అతి సులభముగా పోగొట్టును

K T కృష్ణమూర్తి ఆచ్చారిగారు, 5/22, మేల్ మాయిల్ పోస్టు (N A DI)

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)

పిల్లల లివర్ లండు స్ప్లీన్ వ్యాధులను నివారించును

డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19, దత్తీన మూడాకీధి, మైలాపూరు, మదరాసు-4 Phone 71854

బ్రాంచి 7, పారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం

అన్ని మందుల షాపులలోను దొరుకును

PM.56-3 TL

మీరే న్యాయం చెప్పండి!

బుద్ధిమంతునికి మంచి బ్లేడ్ ఏది అని

మీరు బ్లేడులవల్ల ఏమి కోరెదరు? చాంకాలముండే పదును — ప్రతిదినమూ సుఖమైన చక్కని ముఖక్షౌరం, ఇటువంటి ముఖక్షౌరమును యెట్లు పొందుదురు? మీరు సెవెన్ ఓ'క్లాక్ బ్లేడులను వాడినచో సుఖమైన ముఖ క్షౌరమును పొందెదరు.

మీరే న్యాయం చెప్పండి. సెవెన్ ఓ'క్లాక్ బ్లేడును ఎచ్చుట తయారైన దైనా తదితర యేబ్లేడుతోనైనను పోల్చి చూడండి. ఏ యితర బ్లేడునూ అట్టి సుఖమును, అట్టి మెత్తదనమును, దీర్ఘకాల పదునును గలిగియుండదు మరియు మీ సౌమ్యకు ఏయితర బ్లేడునూ ఉత్తమ విలువను ఇవ్వదు.

అత్యల్ప విధమైన ముఖక్షౌరమును అంగీకరింప నవసరము లేదు — ఎన్నుకొనుటకు మేలైనవి సెవెన్ ఓ'క్లాక్ బ్లేడులే.

7o'clock BLADES

సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్‌లు

పరకవేది జనుమము బంగారముగా మార్చునని మన మందరమున్ను వినియున్నాము-కాని మనము అది అట్లు చేయలేయుటకు దూరాయుండరేడి. తోమా శెల్లె వెంట్రుకలను వల్ల వెంట్రుకలుగా మార్చుటను మనము వినుటమేగాకుండా చూచి యున్నాము కూడ.

లక్ష్మి

ప్రపంచమంతటా ప్రశంసింపబడినట్టి సహజంగా వెంట్రుకలను నలుపుజేయునది.

తొలి ఏజెంట్లు ఎక్స్ ఎస్ బ్రదర్స్ వారా అమ్మబడునదార్ 1.

విజయస్టు కి కర్నూలు, అండ్, కో., కొంబాయి 2.

ఏజెంటు! జే బలభద్ర అండ్ కంపెనీ, పాత పైబాబజార్ వీధి, మద్రాసు.

మీరు శిఖరాగ్రమును సాధించారు

మీరు ప్లేటో 66 ను కొన్నప్పుడు, అది మీకు అత్యధికమైనంత పనిజేయును. పెద్దగా వ్రాయునట్టి గట్టి పాకీగల్గి, మరియు చిక్కుబేని నిర్మాణము

Plato 66

ఈ దినమే ప్లేటో పెన్నును కొనండి

రూ 4/- మాత్రమే

మత్రేవారి నిర్మాణములు

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ది బెస్ట్ ఫౌంటన్ పెన్ డిపో

78 దేవకరాజ్ మేనషన్,

ప్రెన్సెస్ స్ట్రీట్, బొంబాయి-2

SH 349 TEL

మద్రాసు ఏజెంటు ది పేటో ట్రేడర్, 97 నారాయణ మొదలీవీధి, మద్రాసు

సంవత్సరంపొడుగూ ఆమె కుటుంబానికి 'ఓవల్‌టిన్ యిస్తుంది'

"ఓవల్‌టిన్"లో ఆరోగ్యం, అందం వీటి పెట్టే అమూల్యమైన గుణాలుండటంవల్ల తెలివిగల గృహిణి తన కుటుంబానికి సంవత్సరం పొడుగునా "ఓవల్‌టిన్" ఇస్తుంది.

"ఓవల్‌టిన్" ఎల్లప్పుడూ సేవించదగిందే దరిగా ఉన్నప్పుడు ఒక టీ పేకీ "ఓవల్‌టిన్"కంటె ఉత్తమమైనది ఇంకోటలేదు. ఎందరాలంలో అది ఉత్తమమైన శీతలపానీయంగా ఉపకరిస్తుంది. అది నిదురకు, శరీరానికి పుష్టినిచ్చి హాయిగా నిద్రపట్టించును. "ఓవల్‌టిన్" ఇక్కటి పిండమైన ఉత్తమ ఆహారములతో తయారుచేయబడింది. ఇంకను దీనిలో అదనంగా వి. డి విటమిను చేర్చబడ్డాయి మీ స్టోరునుంచి అర్థరు చేయండి. అయితే అవతరకం "ఓవల్‌టిన్" మాత్రమే వాడండి.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్సు ట్రేడింగు కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.

ఓవల్‌టిన్

చల్లగాగాని వేడిగాగాని త్రాగవచ్చును

"ఓవల్‌టిన్" అమెచూర్ కార్యక్రమం విజాన్ రేడియోలో శనివారాలు రాత్రి నుంచి 8.30 గంటల వరకు వినండి. (హిందీ-11.72 మీటర్లు)

EV. 445

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
శు॥ పంచమి జూన్ 15 శుక్రవారం
శు॥ పంచమి 6-8 అష్టమి రా॥4-58 పూర్వాభాద్ర 9-39 వర్జ్యం 16-48 ల 18-18 కు
శు॥ నవమి జూన్ 16 శనివారం
శు॥ నవమి రాత్రి 4-15 ఉ॥ భ 9-15 వర్జ్యం 17-44 ల 19-2 కు

ఆంధ్రపత్రిక

ఉదయ శేషాచల యోపరించిన
పరమపద సుప్రభాతము తన మనంబున కగు దా
పొందుచు భక్తి సేయుటకై
పరాయణుడు పరమదర్శనపటుండెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
శుక్రవారం

బొంబాయి భవిష్యత్తు

బొంబాయి నగరంతో కలిసిన సంయుక్త మహారాష్ట్రను సాధించేనిమిత్తం ఎడతెగని మార్చిమాసంలో ప్రారంభించిన సత్యాగ్రహ ఉద్యమాన్ని క్షిప్రతరం చేయడానికి సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యవర్గం తీర్మానించి శాంతియుత పద్ధతుల ద్వారా ఈ ఉద్యమాన్ని సాగించాలని మహారాష్ట్ర సమితి సంకల్పం.

బొంబాయినగరం భవిష్యత్తుని ఇటీవల జరిగిన కాంగ్రెస్ సంఘ సమావేశంలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మహారాష్ట్రులో ప్రజల అసంతృప్తిని తగ్గించే విధంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రధానమంత్రి కూడా అంగీకరించారు. ఈ యథార్థ స్థితిని కేంద్రమంత్రి కూడా అంగీకరించారు. అయితే వారు యథార్థ స్థితికి అనుగుణంగా వ్యవహరించలేక పోయినారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు 18 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లు ప్రస్తుతం పార్లమెంటు సంఘ పరిశీలనలో వున్నది. జులై-ఆగస్టు మాసాల్లో ఈ సంఘ నివేదిక, బిల్లు పార్లమెంట్‌లో చర్చకు రాగలవు. కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం సభ్యులకు తమ అభిమతాన్ని తెలపడానికి పూర్తి స్వాతంత్ర్యాన్నిచ్చి బొంబాయి వ్యవహారంపై పార్లమెంటు అభిప్రాయాన్ని తెలుసుకొని, ఆ ప్రకారం బొంబాయి సమస్యను పరిష్కరించడం మంచిది, అంతవరకూ సంయుక్త మహారాష్ట్ర సమితి సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించకుండడం అవసరం. పార్లమెంటు నిర్ణయం అందరికీ శిరోధార్యం కావాలి. ఆ నిర్ణయం జరిగేవరకూ నిగ్రహంతో వ్యవహరించడం ధీరుల లక్షణం.

పిడరు కుటుంబ హత్య

నీళ్లుతోడి తీసిన కత్తి

బెంగుళూరు, జూన్ 14:— శ్రీ బేలూరు శ్రీనివాసయ్యంగార్ కుటుంబం అంతటినీ హత్య చేసిన నంపు నాయకుడు కృష్ణప్ప యింటి వెనక లోతైన గూటిలోనుంచి మద్రాస్ ఇంజనీరు వర్గం సహాయంతో పదిహేనడుగుల లోతు నీరుతోడి, బెంగుళూరు పోలీసులు ఒక కత్తి తీశారు.

రెండు వైపులా పదునైన యీ కత్తితో వెస్లీడరు కుటుంబంలోని వారిని హత్య చేసిఉంటారని తెలుస్తోంది.

బీహార్ మంత్రివర్గంపై ఆరోపణల విచారణ

న్యూఢిల్లీ, జూన్ 13: బీహార్ మంత్రివర్గంపై లంచగొండితనం, దుష్పరిపాలన అరోపణలను పరిశీలించి, విచారించదగిన అంశాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డుకు నివేదించారని తెలుస్తోంది. 74 మంది బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యులు మంత్రివర్గంపై ఈ అరోపణలు తెచ్చారు.

మహారాష్ట్ర సమితి కార్యవర్గ తీర్మానాలు యథాతథంగా అమలు జరిగితే బొంబాయి, మహారాష్ట్ర ప్రాంతాల్లో తిరిగి కల్లోలం ప్రజ్వరిల్లడం తథ్యం. అర్థ శతాబ్దం క్రిందట సూరత్‌లో లోకమాన్య తిలక్ నాయకత్వాన జరిగిన సంఘటనను మరిపించి వేయగల విషాద సంఘటనలు ఎన్నో జరగక తప్పదు. మహారాష్ట్ర ప్రాంతంలో సాధారణ పరిపాలనా నిర్వహణే అసాధ్యమౌతుంది.

సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యక్రమాన్ని మహారాష్ట్ర కాంగ్రెసు సంఘం కూడా అమలు జరిపే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్‌వాదులు చాలా మంది మహారాష్ట్ర సమితిని సమర్థిస్తున్నారు. పలువురు కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసి బొంబాయితో కూడిన మహారాష్ట్రరాష్ట్రాన్ని సాధించడానికి సత్యాగ్రహ ఉద్యమంలో చేరారు. కాంగ్రెస్ కార్యవర్గము, కేంద్ర ప్రభుత్వము ప్రస్తుత పరిస్థితులలో ముందు చూపుతో, రాజనీతిజ్ఞత కలిగి వ్యవహరింపవలసి వుంటుంది.

మహారాష్ట్ర సమితి సత్యాగ్రహ వుద్యమాన్ని శాంతియుత పద్ధతులలో సాగించాలని సంకల్పించినా, ఉద్యమం ప్రారంభమైన తరువాత, ఈ సమితికి ఉద్యమాన్ని అదుపులో వుంచే శక్తిగాని, సామర్థ్యం గాని వుండదని ఇంతవరకూ సాగిన ఉద్యమ చరిత్రే స్పష్టం చేస్తున్నది. ఇరువర్గాలూ వివేకంతో దేశ భద్రత, క్షేమం, జాతి ఐకమత్యం ప్రధానంగా భావించి ప్రవర్తించకపోతే దేశాన్ని అరాచక శక్తులకు అప్పగించవలసివస్తుంది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లు ప్రస్తుతం పార్లమెంటు సంఘ పరిశీలనలో వున్నది. జులై-ఆగస్టు మాసాల్లో ఈ సంఘ నివేదిక, బిల్లు పార్లమెంట్‌లో చర్చకు రాగలవు. కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం సభ్యులకు తమ అభిమతాన్ని తెలపడానికి పూర్తి స్వాతంత్ర్యాన్నిచ్చి బొంబాయి వ్యవహారంపై పార్లమెంటు అభిప్రాయాన్ని తెలుసుకొని, ఆ ప్రకారం బొంబాయి సమస్యను పరిష్కరించడం మంచిది, అంతవరకూ సంయుక్త మహారాష్ట్ర సమితి సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించకుండడం అవసరం. పార్లమెంటు నిర్ణయం అందరికీ శిరోధార్యం కావాలి. ఆ నిర్ణయం జరిగేవరకూ నిగ్రహంతో వ్యవహరించడం ధీరుల లక్షణం.

సాంకేతిక విద్యాసంస్థ

సమితిసంఘ నిపుణులు సంప్రతింపుల

న్యూఢిల్లీ, జూన్ 13: ఉన్నతి సాంకేతిక విద్యా సంస్థను బొంబాయిలో నెలకొల్పడానికి తగిన దస్త్రాలను తీసుకొనేందుకు వచ్చిన విక్యరాజ్య సమితి విద్యా సాంస్కృతిక సంఘ ప్రతినిధివర్గం ఢిల్లీనుంచి పారిస్‌కు బయలుదేరింది. ఇక్కడ యీ సంఘం గత ఆరువారాలుగా ఉండి పనిపూర్తి చేసింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈవిద్యాసంస్థను నెలకొల్పుతారు. ఈ ప్రతినిధి వర్గంలో ఎడుగురు పోనియట్ నిపుణులు కూడా ఉన్నారు.

దేశంలో గల వివిధ సాంకేతిక విద్యా సంస్థలను వీరు సందర్శించారు. భారతప్రభుత్వంతో ఈ సంస్థ నిర్మాణాని కయ్యే ఖర్చు మొదలయిన విషయాలను తెలుసుకున్నారు. వివిధ రంగాలలోను పరిశోధనలను చేయడానికి రష్యానుంచి తెచ్చుకోవలసిన పరికరాల జాబితాలను తయారు చేశారు. ఈ పరికరాలకు ఒక కోటి యాభై లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

ఈ విద్యాసంఘం ఇచ్చే యీ సహాయ కార్యక్రమంలో 15 మంది సోవియట్ నిపుణులను తీసుకొంటారు. ఇరవైమంది భారతీయులకు రష్యాలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమానికి విశ్వరాజ్య సమితి సాంకేతిక సహాయ నిధికి రష్యా ఇచ్చే సొమ్మునుంచి సహాయం చేసారు. భారత దేశంలో సాంకేతిక విద్య ఉన్నతి ప్రమాణంలో నే ఉంది కాని రష్యాలో ఇక్కడి విభిన్న పద్ధతులను అనుసరిస్తున్నారని సోవియట్ నిపుణుల నాయకుడు అన్నారు. రష్యాలో సిద్ధాంతాలకు ప్రాముఖ్యం ఇస్తారనీ, భారతదేశంలో అభ్యాసానికి ప్రాముఖ్యం ఇస్తారనీ ఆయనఅన్నారు. దేశంలో అధికంగా ఇంజనీర్లు కావాలనీ, ఇందుకు ప్రస్తుత విద్యాపద్ధతిలో మార్పు కావాలనీ నెలకొల్పబోయే విద్యాసంస్థ ఈలోటును తీర్చగలదనీ ఆయన తెలిపారు.

సమద్‌ఖాన్‌పై అరెస్టు ఉత్తరువు

అమలు జరగలేదు

కరాచి, జూన్ 13: తెలూచిస్తాన్ గాంధిగా పేరొందిన అబ్దుల్ సమద్ ఖాన్‌పై పశ్చిమ పాకిస్థాన్ 'అన్సు' ప్రాంత ఆసిస్టెంట్ కమిషనరు అరెస్టు ఉత్తర్వులను జారీచేశారు. కాని ఆ ఉత్తరువు అమలు మాత్రం జరగలేదు. శ్రీ సమద్‌ఖాన్ క్వెట్టాలో లేరు. ఖుదాన్ సౌభ్రాతృత్వ సంఘాన్ని ఈయన నెలకొల్పారు. ఈ సంఘానికి ఈయనే అధ్యక్షుడు. పాకిస్థాన్ ప్రజలను ఈయన రెచ్చగొడుతున్నారనీ, అందువల్ల పొరబాటున చట్టం ప్రకారం ఈయనను అరెస్టు చేసి, నిర్బంధించాలని ఉత్తర్వులు పంపినట్లు క్వెట్టా పత్రికలు ప్రకటించాయి.

భారతదేశానికి ఫిన్లండ్ సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, జూన్ 13: భారతదేశానికి 20 లక్షల ఫిన్నిష్ మార్కులు (రు 28,000) ఖర్చులో సాంకేతిక సహాయం ఇవ్వడానికి ఫిన్లండ్ ప్రభుత్వం ధనం కేటాయించింది, ఫిన్లండ్ పర్యటిస్తున్న భారత పారిశ్రామిక సుహృద్రాయబార వర్గానికి ఫిన్లండ్ వాణిజ్యమంత్రి విందు యిస్తూ తెలియచేశారు.

భారత రాయబారవర్గం అయిదు రోజులు ఫిన్లండ్ పర్యటించి అక్కడి విద్యుత్పాదకశాలలు, న్యూస్ ప్రింట్, పోలిఇథ్సు, రైలు ఇంజన్లు, నౌకానిర్మాణ పరిశ్రమలు చూశారు. ఫిన్లండ్ భారత నౌకానిర్మాణ పరిశ్రమకు సహాయం చేస్తే మంచిదని భారత రాయబారి వాయకుడు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ విందులో సూచించారట.

బళ్లారి, జూన్ 14: ఊరేగింపులు, సభలు నిషేధిస్తూ జారీచేసిన 144 సెక్షన్‌ను యీ నెల 20 వరకు పొడిగించారు.

వాతావరణం

మదరాసు, జూన్ 14: ఆంధ్రదేశంలో కొన్నిచోట్ల వర్షించింది. కర్నూలు, బళ్లారిలలో 4 దుక్కులు, ఆరోగ్యవరం, అనంతపురంలో 2 దుక్కులు వాన పడ్డది. 15 వ తేదీ పొయ్యంత్రంలో ఆంధ్రదోస్తాలో సరాయలసీమలోను అక్కడక్కడ జల్లులు పడతాయి.

కళింగపట్నం	—	91	88
గన్నవరం	—	105	78
కాకినాడ	—	99	83
బందరు	—	102	79
నెల్లూరు	—	105	82
నిడదవోలు	—	104	79
ఒంగోలు	—	104	80
రాంటచింతల	—	108	—
విశాఖపట్నం	—	97	88
అనంతపురం	—	91	72
ఆరోగ్యవరం	—	91	68
కడప	—	101	78
కర్నూలు	—	101	73
హైదరాబాదు	—	97	73
మదరాసు	—	95	82
బెంగుళూరు	—	90	67
బళ్లారి	—	96	66
న్యూఢిల్లీ	—	108	93

6 వేల టన్నుల ఉల్లిపాయ ఎగుమతి

మిగులు ఉంటే మిర్చి ఎగుమతికి కూడా అవకాశం

కర్నూలు, జూన్ 14: ఆంధ్రదేశం నుంచి 6 వేల టన్నుల ఉల్లిపాయ ఎగుమతికి ఏర్పాట్లు చేస్తున్నామని, పంట మిగులు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే మిర్చి ఎగుమతికి కూడా అవకాశం వుంటుందని, ఎగుమతి దిగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ శ్రీ ఇ. సి. శంకర్ వెల్లడించారు.

శ్రీ శంకర్, ఉల్లిపాయల ఎగుమతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వాధికారులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి యిక్కడికి వచ్చారు. వారికి నిన్న సాయంత్రం కర్నూలు ఆంధ్ర వాణిజ్య మండలివారు, నుంచిలి కార్యాలయాధికారులతో విందు చేశారు. స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ ఫిలిపోస్ అధ్యక్షతన జరిగిన యీవిందు సభకు, పట్టణంలోని ప్రముఖ వర్తకులు చాలా మంది వచ్చారు.

ఈవిందుకు పూర్వం, శ్రీ శంకర్ ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డితోనూ, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, కె వి న్యాయశాఖ కార్యదర్శి, ఎం. టి. రాజుతోనూ ఉల్లిపాయ ఎగుమతి ఏర్పాట్లు విషయం చర్చించి, ప్రభుత్వాధికారుల సహకారానికి సంతోషం వెల్లడించారు.

విందు సందర్భంలో, వాణిజ్య మండలి సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ, పొగాకు పంటకు కేంద్ర స్థానమైన గుంటూరుకువెళ్ళి అక్కడి పొగాకు రైతులను, ప్రముఖ వ్యాపారస్థులను కలుసుకొని మాట్లాడానని చెప్పారు.

మిర్చి ఎగుమతి

మిర్చి ఎగుమతి విషయం ప్రస్తావిస్తూ ఆంధ్ర దేశంలో, మిర్చిపంట, అవసరానికి మించి ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించక పోయినందున, యీ రాష్ట్రంనుంచి మిర్చి ఎగుమతి కాకూడదని, భారత ప్రభుత్వం నిషేధం పెట్టింది. ఎగుమతి కోటా యివ్వని కారణముచేకాని ముఖ్యమా రేదు. రాష్ట్రంలో మిర్చి ఎక్కువగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే, కేంద్ర ప్రభుత్వం ఎగుమతికి అవకాశం యిస్తుంది" అని తెలియజేశారు.

ముక్తి ఇవ్వడం ఎగుమతికి కల్పించిన సదుపాయాల [illegible] విశాఖపట్నం [illegible] పట్టణం మీదుగనడిపికి [illegible] యుండేది. భారీ వాగన్లు [illegible] యునుమునింపి, పంపేయేర్పాటు చేశామని అన్నారు.

విశాఖపట్నం తేవులో, దిగుమతులను, ఎక్కువచేసే అవకాశాలు పరిశీలించడానికి త్వరలో అక్కడికి వెడుతున్నామని, కాకినాడ మచిలీపట్నములకు కూడా వెడతానని చెప్పారు.

వాణిజ్యమండలి విజ్ఞప్తి

వాణిజ్య మండలి సమర్పించిన విజ్ఞప్తిలో యీ విధంగా ఉన్నది:

"ఆంధ్రదేశం వ్యవసాయం ప్రధాన వృత్తిగాగల దేశం. ఆంధ్రకు కావలసిన వస్తువులు ఎక్కువగా, మద్రాసు మార్కెట్ నుంచే రావలసి ఉన్నది. కొంతవరకు కలకత్తా బొంబాయినగరాలనుంచి కూడా తెప్పించుకొంటున్నాము.

దిగుమతి లైసెన్సును యిచ్చే విషయంలో, యిదివరకిటి దిగుమతులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం లైసెన్సులు యిస్తున్నది. అలా చేయడంవల్ల, ఆంధ్ర వ్యాపారులు దిగుమతి వ్యాపారం చేసుకొనే అవకాశం లభించడంలేదు. అందుచేత, కొత్తగా దిగుమతి వ్యాపారానికి వచ్చేవారు, దిగుమతి చేసుకోగల వస్తువుల జాబితా పెంచి, ఎక్కువమంది యీ వ్యాపారానికి వచ్చేట్లుగా ప్రభుత్వం ఉదారమైన విధానాన్ని అవలంబించాలి.

మద్రాసు నుంచి ఎగుమతి అయ్యే, బియ్యం, మిర్చి ఉల్లిపాయలు మొదలైనవి, ఎక్కువగా, ఆంధ్రదేశంలో పండిన వే అయినా, అంధ్ర వ్యాపారులకు లభించే వాటా బహు కొద్ది కాబట్టి, మీరు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి బియ్యం ఎగుమతి, కాకినాడ విశాఖపట్నం రేవులనుంచి ఎగుమతి అయ్యేట్లు చూడాలి. ఆంధ్రదేశంలో బరిపంట ఎక్కువ. అందుచేత బియ్యం ఎగుమతి అనుమతిస్తే, కష్టమేమీ ఉండదు. ఉల్లిపాయలు, మిర్చి ఎగుమతికి కొత్త కోటాలు మంజూరు చేయాలని కోరుతున్నాము."

డిప్యూటీ చీఫ్ కంట్రోలర్, కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆంధ్రకు నిర్ణయించిన ఉల్లిపాయల ఎగుమతి కోటా, పూర్తిగా ఎగుమతి అయ్యేందుకు తీసుకొన్న చర్యలు వివరించారు. "ఆంధ్రలో పండే ఉల్లిపాయలకు బయట మంచి గిరాకీ ఉన్నది. అయితే వ్యాపారస్థులు, ఆంధ్రదేశంలో పండిన ఉల్లిపాయలకు బదులు, యితరప్రాంతాలలో పండిన ఉల్లిపాయలు ఎగుమతి చేస్తున్న సందర్భాలనేకం కన్పించాయి. ఈ విషయం జిల్లా మార్కెటింగు అధికారులకు, రవాణా అధికారులకు తెలుపుతూ డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ సర్క్యులర్ జారీచేశారు. తగు చర్య తీసుకొంటామని వారు నిన్నటి చర్చల సందర్భంలో హామీ యిచ్చినట్లు తెలిసింది.

ఇకనుంచీ ఉల్లిపాయల ఎగుమతి దారులు, అవి ఆంధ్రదేశపు పంట అని, జిల్లా మార్కెటింగు ఉద్యోగులవద్ద ధృవపత్రాలు పొందాల్సి వుంటుంది.

పాఠ్యగ్రంథ ప్రచురణ సంస్థ విశాలాంధ్ర లోనే

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జూన్ 14: పాఠ్యపుస్తకాల ప్రచురణకు ఒక స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన సంఘం సిఫార్సు చేసినట్లు తెలిసింది. అయితే రాష్ట్ర పునర్నిర్మాణం దృష్ట్యా యీ సమస్యపై తమ నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది.

ఈ సంఘం చేసిన సిఫార్సు ప్రకారం ప్రారంభంలో స్వంతి ముద్రణాలయం మొదలయినవని ఏర్పాటు చేసుకునేందుకు ఈ సంస్థకు 10 లక్షల ఋణ రూపేణా సహాయం అందజేయాలని అంచనా వేశారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా ఈ సంఘం చేసిన సిఫార్సు ప్రకారం 8 మంది సభ్యులతో తాత్కాలికంగా ఒక సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు యీ సంఘ అధ్యక్షుడుగా ఉంటారు. అమోదించిన జాబితాలో గల పాఠ్య పుస్తకాలను వీరు పరిశీలించి ఏ పుస్తకాలు నిర్ణయించాలో ప్రభుత్వానికి వీరు సలహాయిస్తారు. అప్పుడు ప్రచురణకర్తలు పుస్తకం వెలలో నూటికి 15 వంతులు ప్రభుత్వానికి చెల్లించాలి. ఆయా తరగతులలో చదివే విద్యార్థుల సంఖ్యను యిందుకు ప్రాతిపదికగా తీసుకుంటారు. ఈ విధంగా బ్రాంతుల మొత్తంలో ప్రచురణ సంస్థ ఏర్పాటు వల్ల జరగవచ్చు. [illegible] సంఘ సభ్యుల వరం [illegible] యు

నూతన బర్మా ప్రభుత్వ విధానం

తటస్థంగానే ఉంటుందని శ్రీ బాస్వే ప్రకటన

రంగూన్, జూన్ 18: ప్రపంచంలోని పరస్పర విరుద్ధ కూటాల మధ్య సామరస్య, సద్భావాలను కలిగించటానికి వీలుగా బర్మా ప్రభుత్వం "స్వేచ్ఛాతటస్థ" విధానాన్ని కొనసాగిస్తుందని బర్మా కొత్త ప్రధాని శ్రీ భాస్వే మంత్రివర్గ సమావేశంలో ప్రకటించారు.

దేశంలో శాంతి భద్రతల స్థాపనకు ప్రభుత్వం నీతితో పని చేస్తుందని ప్రధాని అన్నారు. మన మంచిదనాన్ని అవకాశంగా తీసుకొని దేశం నలుసు మూలలా చెలరేగిన విధ్వంసక శక్తులను పూర్తిగా అణచి వేస్తున్నామని శ్రీ భాస్వే వివరించారు.

దేశంలో అత్యవసర పదార్థాల ధరలను తగ్గించి ప్రజల జీవితి ప్రమాణాన్ని బాగా క్రిందికి తెచ్చేందుకు గూడా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వీరు చెప్పారు.

శ్రీ డి. యస్. రెడ్డి

కర్నూలు, జూన్ 14: ఈ నెల 21 నుంచి 26 వరకు శ్రీనగర్ లో జరిగే సెకండరీ విద్యాగోష్ఠిని నిర్వహించడానికి ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. యస్. రెడ్డిని నిర్ణయించారు. వివిధ రాష్ట్రాలలోని విద్యాశాఖల డైరెక్టర్లు, ప్రణాళికాశాఖల డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొంటారు. సెకండరీ విద్య పునర్నిర్మాణ సమస్యలనురించి చర్చిస్తారు.

సభలు-సమావేశాలు

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ యీ నెల 16, 17 తేదీలలో పెనుగొండలో జరుగుతుంది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన సభ జరుగుతుంది. శ్రీ పప్పూరి రామాచార్యులు ప్రారంభిస్తారు.

గుడివాడలో బంటుమిడి రోడ్డుమీద మోటూరు చేనేత వస్త్రాలయంలో యీ నెల 17 న జిల్లా చేనేతవస్త్ర ఉత్పత్తి వ్యాపారుల సమావేశం జరుగుతుంది.

కాశ్మీరు సమస్యపై శాంతియుత కృషి

డా॥ కట్జూ స్పష్టీకరణ

ఉదకమండలం, జూన్ 13: కాశ్మీర్ సమస్యను శాంతియుత పద్ధతుల్లోనే పరిష్కారం చేయాలని భారత ప్రభుత్వం సంకల్పించిందని సిరియాలో పాకిస్థాన్ రాయబారి శ్రీ లాల్ పా బుఖారీ కాశ్మీరు విషయంలో భారతదేశంతో యుద్ధం తప్పదని చేసిన ప్రకటని అసమంజసమనీ రక్షణమంత్రి డాక్టర్ శ్రీ కైలాసనాథ్ కట్జూ అన్నారు.

ఆయన ఇలా అన్నారు: "భారత దేశానికి సంబంధించినంత వరకూ అలాంటి ప్రకటనలకు విలువ లేదు."

"రక్షణశాఖ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వెల్లింగ్టన్‌లో ఒక కళాశాలను శాశ్వతంగా నెలకొల్పుతారు. దాని అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో నే ప్రారంభిస్తారు."

"దేశంలోని గ్రామీణ, నగర ప్రాంతాలు అన్నిటిలోనూ ఈ ప్రణాళిక జయప్రదంగా సాగేందుకు కాంగ్రెసు కార్యకర్తలందరూ కృషి చేయాలి. మన దేశంలోని ప్రజలు ఉండేవలసినంతి సౌభాగ్యంగా లేరని మనకు తెలుసు మనలో చాలామందికి మంచి ఆహారమూ, గుడ్డ కావాలి. అందువల్ల మొదట ఈ అవసరాలను తీర్చడం మన విధి. సహకార వ్యవసాయ సంఘాల మొదలయిన వాటిని నెలకొల్పి, కాంగ్రెసు కార్యకర్తలు పనిచేస్తారనేమను కొంటున్నాను. ఇటువంటి సహకార వ్యవస్థలవల్ల రైతులకు లాభం కలగడమే కాకుండా, ఉత్పత్తి గూడా అధికం అవుతుంది."

ఒక భాషలోని గ్రంథాలను యితర భాషలలోనికి అనువాదం చేయాలనీ, ఇది ఐకమత్యానికి తోడ్పడుతుందనీ ఆయన అన్నారు. భూదానోద్యమం జయప్రదం కావడానికి శ్రీ వినోబాజీ తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కుస్తీలో రాజంపేట వస్తాదు గెలుపు

రాజంపేట, జూన్ 12: సాయిబాబా గుడాలో రాజంపేట వస్తాద్ ఖాజామియాకు, కడపకోటలవడ్డ తాళేంబిరాం సాహెబ్ పైల్ వాన్‌పు మిన్న పాయంత్రము కుస్తీ పోటీ జరిగింది. కడప పైల్ వానును, రాజంపేట పైల్ వాను ఖాజామియా ఓడించాడు. జనం ఖాజామియాకు పురవీధులనుండా పుష్పవర్షము జరిపిరి.

సంపాదకునకు లేఖలు

ఆంధ్ర సాహిత్యపరిషత్తు

ఆర్యా, జూన్ 12 ఆంధ్రపత్రికలో "సంపాదకునకు లేఖలు" క్రింద శ్రీ భమిడి సత్యనారాయణశర్మగారు కాకినాడనుంచి "ఆంధ్రసాహిత్య పరిషత్తు" అనే శీర్షికతో ఒకలేఖ వ్రాశారు. అందులో "వాఙ్మయసేవ యనగా నేమి? భాషను నియమబద్ధ మొనరించు టెందులకు? ఈ విషయములు నేటి యాంధ్ర రచయితలు గమనింతురు మన్నారా?" అని వరుసగా మూడు పర్యాయములు వేశారు.

రెండవ పేరాలో మరో సిద్ధాంతం చేశారు. ఆంధ్రవాఙ్మయకర్తలు రెండు పాయలుగా చీలిఉండడంవల్ల "రాజకీయ, సాంఘిక, నైతిక దృక్పథములందు విభిన్నరుచులకూడ నేర్పడినవి" అన్నారు. ఏది ముందు? ఏది వెనుక? నిజంగా (వాఙ్మయ) సాహిత్య సంప్రదాయంలోని వైవిధ్యం రాజకీయాగ్రుల్లో విభిన్నరుచులకు కారణమయిందా? ఎంతమాత్రమూ కాదు. ఈ విభిన్నరుచిత్వమే సాహిత్యంలో వివిధశైలులకూడా చాలావరకు కారణం. అంతేకాకుండా ఇతర సాహిత్యాలతో గల సామ్య సాహిత్యం తెలుగు సాహిత్యాన్నికూడా ప్రభావితం చేసింది. కాబట్టే తెలుగు సాహిత్యంలో కొత్త సంప్రదాయాలెన్నో నెలకొన్నాయి. ఇది సుస్పష్టమైన విషయం.

"గ్రాంథికభాషనే వ్యవహారము నందు ప్రచరింపజేయుటలో అనేక విప్రతిపత్తులు కల్పింపబడి..." అని ఒక వాక్యం మొదలుపెట్టారు. "వ్యవహారం" అంటే వ్యవహారాన్ని బట్టి "వాగ్వ్యవహారం" అని అర్థం. దైనందినమూ మనం మాటలాడుకు నేటప్పుడు గ్రాంథికభాషనే ఉపయోగించాలనీ, దానికి విప్రతిపత్తులు కల్పింపబడ్డాయనీ వారి భావమేమో అనిపిస్తుంది. కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు గ్రాంథికంలోనే మాటలాడేవారట! దానిని అద్భుతంగా చెప్పుకు శేవారు. అంటే గ్రాంథికభాషలోనే గ్రంథాలన్నీ వ్రాస్తున్నప్పుడుకూడా ఇటువంటి ఏ ఒక్కరో ఇద్దరో గ్రాంథికంలో మాటలాడేవారన్నమాట! అందువల్ల గ్రాంథికభాషనే వ్యవహారంలో ప్రచరింపచెయ్యడం అన్నది 'సత్యానికి' సత్యవిప్రతిపత్తి' శాబట్టి ఈ వాదు ఎత్తులో ఏదో కల్పించాడనుకొనడం పట్టబోయి. ఇకపోతే సంప్రదాయం సరిగా దీనికి విరుద్ధంగా ఉంటుంది. వ్యవహారంలో వున్నభాషనే సవరించుకుని గ్రంథాలలో వాడుకుంటారు. అందులో ప్రాథమికమూ, సహజమూ వదిలి వ్యావహారికం ప్రవేశించినట్లు కన్పిస్తుంది. అందువల్ల గ్రాంథికాన్ని వ్యవహారంలో వాడడం కృత్రిమం; వ్యావహారికాన్ని గ్రంథాలలో వాడడం సహజం.

ఇంక ఆంధ్రసాహిత్య పరిషత్తు విషయం. "వాటినుండి చేటిలకు నొకే తీరున నేవ యొనరించుచున్నది" అని వ్రాశారు. సమారర్థశతాబ్దం క్రిందట రాజకీయభాషా ధురంధరులు స్థాపించారనికూడా వ్రాశారు. మన తెలుగుకు పట్టిన గ్రహచారం రాజకీయభాషా ధురంధరులు చేపట్టడమే. సాహిత్య ప్రజలు సాహిత్యానికి ఉపయోగిస్తారు కాని రాజకీయ భాషా ధురంధరులు కారు. వారు పాలించినవారు సాహిత్యప్రజలే. అందువల్లనే కొన్నాళ్లు ఆంధ్రసాహిత్యపరిషత్తు ఆంధ్రుల ఆదరాభిమానాలను చూరగొనగలిగింది. ఈ వాదు రాజకీయభాషా ధురంధరులదే యాజమాన్యం గా బోలు! మందకొడిగా నడుస్తుంది. వారు సంపుటాలతో "సూర్యరశ్మాంధ్రవిభుంధువు" విశ్రాంతి తీసుకుంటున్నది. కాకినాడలో జరిగిన పరిషద్వార్షిక సభలో వ్యాకరణ సంస్కారం గురించి ఆలోచించారు. కాని అది యింతవరకూ ఆకారం ధరించలేదు. పరిషత్పత్రిక సకాలంలో, సక్రమంగా రావడం లేదు. ఇంక చేస్తున్న పని ఏమిటికి? ఒక తీరున నేవ చేస్తున్నదనడం పూర్వులపట్ల తమ సంస్కారహీనతను వెలుబుచ్చియుండి. 19-12-56 తేదీనా లేక 15-1-57 తేదీన జరుపవలయునా? యని వారిసంశయము అయి యున్నది. ఆంధ్రదేశ ఉత్సవము, ధనుర్మాస ప్రారంభమయి మకర ప్రవేశమగు లోపల జరుపుకు ఆంధ్రదేశంలోనో అవ్యవధిలో జరుపవలయును. ఇది అత్యంత ప్రధానము. 15-12-56 తేదీన ధనుర్మాస ప్రారంభమై 14-1-57 తో మకరప్రవేశమగుచున్నది గనుక 19-12-56 తేది యందే ఆంధ్రశ్రీత్సవము జరుపవలయును. ఇక రెండవ పక్షమునే 15-1-57 తేదీ నాటికి ధనుర్మాస మే వెళ్ళిపోయినందున అది ప్రధానముగా నేరదు. గనుక నానిశ్చయాభిప్రాయము 19-12-56 తేదీయే ఘట్టిగా తెల్పుచున్నాను. అయినప్పుడు చిదంబరాది పుణ్యక్షేత్రముల యందు కూడ 19-12-56 న జరుగును. ఇంకా పూర్తి వివరము కొవలయునన్న, చిదంబరమునకు వ్రాసి తెలుసుకుంటే సందేహము పూర్తిగా తీరును.

శ్రీరామకవచం వెంకటేశ్వర సిద్ధాన్తి.
చుండూరు.

* * *

ఆరుద్రోత్సవము

ఆర్యా, 11-6-56 తేదీ ఆంధ్రపత్రికయందు తిక్కిశెట్టిపాడు గ్రామకోపురస్థులు కొట్రపాటి వెంకట సుబ్రహ్మణ్యముగారు ఆరుద్రా ఉత్సవ విషయమై తమ సందేహమును వెలుబుచ్చియుండి. 19-12-56 తేదీనా లేక 15-1-57 తేదీన జరుపవలయునా? యని వారిసందేహము అయి యున్

ప్రయాణికులపై నాగాల దౌర్జన్యం

మద్యపానవ్యతి సామగ్రి అపహరణ

ఇంఫాల్ (మణిపూర్), జూన్ 13: కోహిమా-ఇంఫాల్ రోడ్డులో కొహిమా వద్ద ఒకచోట కొన్ని బస్సులపై దాడాపు వెయ్యిమంది నాగా దుండగులు కొంతమంది దాడిచేసి ముగ్గురిని చంపి, పదకొండులారీలను-కొన్ని లక్షల రూపాయల విలువగల సామగ్రితో సహా అపహరించారని, మణిపూర్ ప్రభుత్వ సలహాదారు శ్రీ కృష్ణ మోహన సింగ్ తెలుపుతున్నారు.

ఈ దుండగులందరూ యువకులనీ, సిపాయిగుసులలో ఉన్న పిరికిబద్ధ ఆధునికమైన ఆటోమేటిక్ ఆయుధాలున్నాయనీ శ్రీ సింగ్ చెప్పారు. ప్రయాణికులందరివద్దా దుండగులు చేతిగడియారాలు, ధనం దోచుకున్నారట.

దుండగులతో పాటు వచ్చిన వర్సులైన నాగాయువతులు కొందరు ప్రయాణికులతో గాయపడినవారికి ప్రథమ చికిత్స చేసి వారికి లేసిరు ఇచ్చారనికూడ శ్రీ సింగ్ చెప్పారు.

ప్రయాణికులు, బస్సుడ్రైవర్లు అందరూ, మొత్తం 185 మంది ఇంఫాల్ చేరుకున్నారు.

పోలీసులు ఏం ఫరవాలేదని చెప్పినా మీపటనే ప్రయాణానికి ఉద్యమించినట్లు గాయపడిన ప్రయాణికుడు ఒకడు చెప్పాడు. కాని దారిలో ప్రమాదం ఉండవచ్చని అధికారులు ముందు హెచ్చరించినట్లు బాధితులు చెప్పుకున్నారు.

తూర్పు జర్మనీలో ఉత్తర కొరియా ప్రధాని

బెర్లిన్, జూన్ 13: ఆరురోజులు తూర్పు జర్మనీ సందర్శించిన ఉత్తర కొరియా ప్రధాని, ఉత్తర దక్షిణ కొరియాలనుంచి విదేశీసేనలన్నీ నిష్క్రమించాలంటూ తూర్పు జర్మనీ ప్రధానితోకలిసి సంయుక్త ప్రకటన ఒకటి చేశారు.

ఉత్తర, దక్షిణ కొరియాలు పరస్పరం యుద్ధానికి దిగబోరనీ, శాంతి ప్రాంతాలా సైనికబలాలు కూడా తగ్గించుకోవాలనీ ఉభయప్రాంతాలూ ప్రకటించి ఆ ప్రకారం ఒప్పందం కుదుర్చుకోడం అవసరమని ఈ ఉభయ ప్రధానులు త్రుటులా సంయుక్తంగా ప్రకటించారు.

కావలి హయ్యర్ సెకండరీ పాఠశాల

కావలి, జూన్ 13: కేంద్ర ప్రభుత్వం ముక్కడి ఉన్నతపాఠశాలను హయర్ సెకండరీ పాఠశాలగ గుర్తించి ఈ సంవత్సరమునుండి, వాల్గవధారమువరకు తరగతులు, కామర్స్, సైన్సు కోర్సులు ప్రారంభించాయి. నెల్లూరుజిల్లా ఉన్నతపాఠశాలలోనూ ఒక్క యీ ఉన్నతపాఠశాలలోనే ప్రత్యేకకోర్సులు ప్రారంభమవుతున్నవి. ఈ కోర్సులను చదువదలచినవారు, ఈ జిల్లా విద్యార్థులు వెంటనే పరిశీలించు జిల్లా విద్యాధికారికి దరఖాస్తు పెట్టుకోవచ్చు.

పాఖాల మాదన్నపేట చెరువులను సాగుకు అనువుగా మరమ్మతుచేయాలి

కొన్ని సంవత్సరాలనుంచీ దినదినాభివృద్ధి పొందుతున్న శిథిల స్థితిపై రైతుల ఆందోళన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వరంగల్లు, జూన్ 13: పాఖాల్, మాదన్నపేట చెరువుల స్థితి కొన్ని సంవత్సరాలనుంచీ చాలా క్షీణిస్తున్నదనీ, మరామతులు లేక సాగు సౌకర్యాలు క్రమేపీ చెడిపోతున్నవనీ, తూములకు, కాలవలకూ నీరు ఎక్కువం లేదనీ నర్సన్నపేటలో సమావేశమై రైతులు ఆందోళన వెల్లడించారు. వీటి బాగునేతకు ప్రభుత్వం చేసే కృషికి తోడ్పడుతామని కూడా చెప్పుకున్నారు.

మహాసభకు తాలూకాలోని అన్ని ప్రాంతాలనుంచీ, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన రైతులు హాజరయినారు. తాలూకాలో అగిపోయిన వ్యవసాయాభివృద్ధి, నీటి పారుదల, కాలువలు, చెరువుల మరమ్మతుల కార్యక్రమాలను ప్రభుత్వదృష్టికి తెచ్చి సత్వరం వాటిని ఆచరణలో పెట్టించడానికై అన్ని రాజకీయ పక్షాలు ఆదుర్దా చూపుతున్నాయి.

పాఖాల ప్రాజెక్టు క్రింద కాల్వలు సాగుబడిలో ఉన్న భూమి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:—

పాఖాల చెరువు: పంపు తూము క్రింద సాగు వివరాలు

	1	2	3	4
	కాలువ పేరు	పొడవు	సాగుబడిఅయ్యేభూమి	పంటపన్నున్న భూమి
1.	జాలబండం కాలువ	12 మైళ్లు	1400 ఎకరములు	900 ఎకరాలు
2	పసునూరు కాలువ	9 ,,	700 ,,	500 ఎకరాలు
3	తుంగబంధం ,,	12 ,,	2200 ,,	1700 ఎకరాలు
4.	మాటువీరారం ,,	6 ,,	600 ,,	500 ఎకరాలు

పాఖాల చెరువు తాలూకు మెట్ట కాలువ ఒకటి, సంగెం, కొనాపురం పాయ, ఆయనపెల్లి, ధర్మారావు పేట గ్రామాల మీదుగా 12 మైళ్లు ప్రవహించి 5200 ఎకరాలు భూమిని సాగుబడికి తెచ్చినా పంటను పూర్తిగా పాధించే టంతిగా లేక 3500 ఎకరాల పంట మాత్రమే సాధ్యం అవుతున్నది. పంపు కాలువల క్రింద కూడా ఇదే స్థితియే.

ఈ లోపాలను సవరించి పునర్నిర్మాణం చేయాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉండి పంపు తూము కాలువలకోసం ఆరు లక్షలు అయ్యే ఒక పథకం తయారుచేసింది. ప్రయోజనాత్మకంగా ఈ పథకం అమలు జరుగవలదుచు ఆయకట్టును తగ్గించి ఆలా జరపచేస్తున్నట్టు గేలుసుకున్న తాలూకారైతాంగం ఈ మహాసభలో తెలుపుతున్నది.

ఈ సభలో శ్రీయుతులు యస్. వి. కె. ప్రసాద్; పాములపర్తి పదాశివరావు; మొదలగువారు ప్రసంగిస్తూ, ప్రాజెక్టు ప్రాధాన్యప్రచారం అని అమలు జరుగటానికి అన్ని రాజకీయ పార్టీల ఐక్యతి క్రింద ఆందోళన, సాగించాలని అన్నారు.

శ్రీ పెండ్యాల రాఘవరావు ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వము దేశీయోద్యోగక్రమం కొనసాగించడమేగాక అసుమానం ఆదిలో సమస్త బాధించినా ఇటీవల ప్రభుత్వం అమలులోనికి తెచ్చిన పథకాలు సంతోషనివృత్తి చేశాయి" అన్నారు.

శ్రీ చుండి జగన్నాథం ఇలా అన్నారు: "ఇతర దేశాలలో సైన్యపు (3) ప్రస్తుతం ఉన్న కాల్వలను వెడల్పుగానూ, లోతుగానూ చేసి రెండు వైపుల గట్లను పక్కా మరమ్మతు చేయాలి

(4) ఈ కాల్వలకున్న అడ్డ వాగులకు వంతెనలు కట్టాలి.

(5) నర్సంపేటనుంచి మాదన్నపేటకు మరియు నర్సంపేటనుంచి తిమ్మంపేటకు ఆయకట్టురోడ్లు నిర్మించాలి

"మాకు ప్రాణప్రదమైనఈపథకాన్ని తక్షణమే అమలు జరుపవలసినది గా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇందులకవసరమైన సహాయం మాకిస్తే వందరూపాయలు కుండా చేయగలమని ఈమహాసభద్వారా ఏకగ్రీవంగా తెలియజేస్తున్నాము. ఇదే సమయంలో ప్రభుత్వం పాఖాల చెరువు అభివృద్ధికిగాను సుమారు నాల్గు వందలతుల రూపాయలు కేటాయించినట్లు తెలిసి ఈమహాసభ తన హర్షాన్ని తెల్పుతోంది.

ఈపథకాన్ని అమలుచేయడంలోనూ మరియు ప్రతి సంవత్సరం నీటిని సద్వినియోగం చేయడంలోనూ అవసరమైన సలహాలు పొందటానికి ఈ మహాసభ కార్యవర్గాన్ని అధికార సలహా సంఘంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈమహాసభ తీర్మానిస్తోంది."

తరువాత "పాఖాల, మాదన్నపేట ప్రాజెక్టుల మహాసభ"కు కార్యనిర్వాహకవర్గము అన్ని రాజకీయపక్షాలకు చెందిన కార్యకర్తలతోను తాలూకాలోని అన్నిప్రాంతాల రైతులకు ప్రతినిధులైనవారితోను ఏర్పాటుచేశారు.

అధ్యక్షుడు శ్రీ యస్. నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఏపూరు లక్ష్మీరెడ్డి, శ్రీ అరికిశెపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ పాల్వాయి దామోదర రెడ్డి, కార్యదర్శి శ్రీ రెడ్డి పెనవెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శులు శ్రీ బ్రహ్మం, శ్రీ కె. సుదర్శన్ రెడ్డి, కోశాధ్యక్షుడు దొడ్డి రమణయ్య. మరి ఇరువదిమంది సభ్యులు.

డాక్టర్ రాధాకృష్ణన్

పోలండు ప్రజల ఘన స్వాగతం

లండన్, జూన్ 13: పోలండులో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు క్రాకోనగరంలో పోలాండీ ప్రజలు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

ఆయన విమానాన్ని పోలండు, భారతజెండాల జాతీయ పతాకాలతో అలంకరించారు. విమానాశ్రయం చేరగానే ప్రజలు అమితమైన ఆనందంతో ఆయనకు స్వాగతం ఇచ్చారు. నగర పౌర సంఘ అధ్యక్షుడు నగర ప్రజల తరఫున ఈయనకు స్వాగతం ఇచ్చారు. విమానాశ్రయంనుండి ఆయన అతిథి గృహానికివెళ్లారు. ఆ గృహంలో వార్సా డావిన్సి, క్రాకాచ్ మొదలైనవారు చెక్కిన శిల్పాలు ఉన్నాయి. నిరి పనితనానికి శ్రీ రాధాకృష్ణన్ ఎంతో మెచ్చుకున్నారు. 15, 16 శతాబ్దాల నాటి పోలండు శిల్పాలను, ఇతర కేంద్రాలను ఈయన చూచారు. ఈయన గౌరవార్థం ఒక సభ ఏర్పాటు చేశారు.

పాక్ భారత నీటితగాదా

లాహోరు, జూన్ 13: భారతి, పాకిస్తాన్ దేశాల మధ్యగల నీటితగాదానుగురించి ప్రపంచ బ్యాంకుకు అందజేయవలసిన సిఫార్సులపై పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం తుది నిర్ణయాలు చేసింది. ఈమధ్యనే ఈ తగాదాపై పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ప్రపంచ బ్యాంకు కొన్ని వివరాలను కోరింది.

గవర్నరు శ్రీ గుర్మాని అధ్యక్షతన గతివారంలోజులుగా మంత్రివర్గం సమావేశమై నిర్ణయాలుచేసింది. రాష్ట్రప్రభుత్వ సిఫార్సులను కేంద్రానికి తెలియజేశారు. ఈ నిర్ణయాలు తీసికొనడంలో అవలంబించిన విధానాన్ని వివరించడానికి ప్రభుత్వ ప్రతినిధి అంగీకరించలేదు. ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలపై కొన్ని ప్రతికూల సత్యదూరమైన వార్తలను ప్రకటించాయన్నారు.

ఈ ప్రాంతంలో ప్రవహించే మూడునదులపైనా ఆనకట్టలను, రిజర్వాయరులను, కాలువలను ఏర్పాటుచేయకపోయినట్లయితే, పశ్చిమ పాకిస్తాన్ స్వతంత్రంగా చేయకోల్లరూపాయల బహుళప్రయోజనాత్మక ప్రణాళికను అమలు చేయవచ్చునని ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలలో స్పష్టంచేసారని కొన్ని పత్రికలు ప్రకటించాయి.

శ్రీకాకుళం పురపాలక భవననిర్మాణం

శ్రీకాకుళం, జూన్ 13: ఈ పురపాలకసంఘం నిన్న సాయంకాలం సమావేశమై ప్రభుత్వంవద్ద 60 వేలు అప్పుగా తీసుకొని, పురపాలక సంఘ కార్యాలయానికి భవనం నిర్మించుటకు తీర్మానించారు.

"మేము బలపడడం భారత దేశానికి ఇష్టంలేదు"

పాక్ విదేశమంత్రి ఆరోపణ

ఖైబర్ (తూర్పు పాకిస్తాన్), జూన్ 13: "మాకు సహాయం చెయ్యవద్దని బ్రిటన్‌కూ, అమెరికాకూ భారతదేశం ఎందుకు చెప్తోంది? మేము బలపడడం భారతదేశానికి ఇష్టం లేకనేకదా? మేం తమకు లొంగిఉండాలనే వారి అభిప్రాయంకాదా? అంటూ పాకిస్తాన్ విదేశమంత్రి శ్రీ హామీదుల్ హక్ చౌదరి పాకిస్తాన్ సైనికకూటమి విధానాన్ని సమర్థించుకొన్నారు.

ప్రత్యేకించి, పశ్చిమదేశాల సహాయం చేసినదేశాలతో పాకిస్తాన్ స్నేహం చేస్తోందని శ్రీ చౌదరి ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. అమెరికాతో స్నేహం చెయ్యడం నేరమేమీ కాదన్నారు.

"అమెరికా ఇచ్చే ఆయుధాలతో పాకిస్తాన్ తన కంటె అయిదురెట్లు జనాభా, మూడురెట్లు సైనికబలంకల భారతదేశంపై దురాక్రమణ జరుపుతుందనుకోడం నమ్మరాని విషయం.

సిద్ధాంతరీత్యా భేదాలున్నప్పటికీ పాకిస్తాన్‌కి రష్యా చీనాలపట్ల దురాభావం ఏమీలేదు" అని చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌కి బియ్యం కొల్లలుగా దిగుమతి అవుతోందని చెపూ, త్వరలోనే ఇక్కడ బియ్యం ధరలు మామూలుకి తిగ్గిపోతాయన్నారు. తొమం తొమం అంటూ ప్రచారం చేసేవారిని శ్రీ చౌదరి విమర్శించారు. మూడేళ్లుగా వరదలమాలంగా వచ్చిన సంభవిస్తోందని చెప్తూ, వరద నిరోధానికి కేంద్రం కార్యక్రమాలు అమలు జరపాలని ఆత్రుతతో ఉందన్నారు.

చీరాలలో అస్తిపన్ను

పెంచాలనే ప్రభుత్వ సూచన నిరాకరణ

చీరాల, జూన్ 12: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, పురపాలక సంఘంవారు పట్టణంలో చేయదలచిన కొన్ని పనులకు డబ్బు సమకూర్చుకోనే నిమిత్తం ఆస్తి పన్నును, నూటికి రు. 18 నుండి రు. 30 వరకు పెంచాలని ప్రభుత్వం చేసిన సూచనను పురపాలక సంఘం క్రితంవారం సమావేశంలో నిరాకరించారు.

సమావేశం శ్రీ రావులవారి ప్రసాదరావు పంతులు (అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది.

మూడవఫారం వరకు ఉచితంగా విద్య చేర్పించవలెనని ప్రభుత్వంవారు పంపిన ఉత్తర్వును, ఆ ఉత్తర్వుపై కమీషనరు, యిందువల్ల 23 వేలు నష్టం వస్తుందని, తెలిపిన అభిప్రాయాన్ని చర్చించారు. ప్రభుత్వ ఉత్తర్వును ఆమోదిస్తూ, పురపాలక సంఘానికి వచ్చే వస్తాన్ని భర్తీచేయడానికి ప్రత్యేకంగా గ్రాంటు యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

అగ్నిమాపక యంత్రాలకు తాత్కాలికంగా పాకలు నిర్మించుటకు, మసీదు వద్ద గడియార స్తంభం కట్టించుటకు తీర్మానించారు.

శ్రీ తిటవరి బసవయ్య సభ్యత్వం కోల్పోగా, వారి సభ్యత్వాన్ని పునరుద్ధరించారు.

రాజమండ్రిలో ప్రదర్శన

బహుమతులు

రాజమండ్రి, జూన్ 12. వారిభానిక వాణిజ్య వస్తుప్రదర్శన మందిరంలో యిటీవల పుష్కరాల సందర్భంగా నిర్వహించిన ప్రదర్శన మొన్నటితో ముగిసింది. బహుమతుల ప్రధానోత్సవ సభకు శ్రీ తెన్నేటి సత్యనారాయణ అధ్యక్షతన వహించారు. శ్రీ వి. వి. ఆర్. దీక్షితులు ప్రదర్శన మందిరం చరిత్ర సమీక్షించారు. శ్రీ తెన్నేటి రామశేంకరం ప్రదర్శన ఏర్పాటు తెలిపారు. శ్రీ అవధానుల వెంకటేశ్వర్లు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు రాళ్లబండి సుబ్బారావు, తోలేటి కనకరాజు, వాజేపు బాపిరాజు. ప్రదర్శన సంఘాన్ని అభినందించారు. ప్రదర్శనలో ఆకర్షణీయమైన మంటపాలను ఏర్పాటుచేసినవారికి ప్రత్యేకంగా రజతపాత్రలను ప్రదర్శనసంఘం బహూకరించింది. శ్రీమతి తోలేటి శేషమ్మ బహుమతులు పంచారు. శ్రీ తెన్నేటి సత్యనారాయణ ప్రసంగిస్తూ కార్యదర్శి శ్రీ అవధానుల వెంకటేశ్వరు కార్యదీక్షను, సామర్థ్యాన్ని కొనియాడారు. ప్రదర్శన సంఘం తిరిపున వారికి రు 500 ఖద్దరు వస్త్రాలు సమర్పించారు. శ్రీ వెంకటేశ్వర్లు ఆ రు 500 లను వస్తుప్రదర్శన నిధికి యిచ్చి పోషక సభ్యులైనారు.

శ్రీ పిఠాపురం నాగేశ్వరరావు లలితగానం వినిపించారు. వారికి నూరు రూపాయలు, రజితపాత్ర బహూకరించారు.

సబ్ రిజిస్ట్రార్ ఆకస్మిక మృతి

రాయగుర్గం, జూన్ 12: సబ్ రిజిస్ట్రారు శ్రీయుతులు లక్ష్మీనారాయణ ఆఫీసునుండి యింటికి నడుచుకొంటూ త్రోవలోనే నుండే లేగి ఆకస్మికంగా చనిపోయారు.

అభిప్రాయ భేదాలు ఇకనైనా పోవాలి

శ్రీ ఎన్. జి. రంగా సలహా

శ్రీకాకుళం, జూన్ 18: "ఆంధ్ర-తెలంగాణా వారిలో అభిప్రాయ భేదాలు రావడం, నాయకులలో ఏకీభావం లేకపోవడంవల్ల చాలా నష్టపడ్డాం. బళ్లారి జోలారు, పర్లాకిమిడి, గంజాం, కోరాపుట్టి ప్రాంతాలను మనం కోల్పోవడానికి కారణమిదే. ఇకనైనా, యీ విభేదాలు పోవాలి" అని శ్రీ ఎన్. జి. రంగా, నిన్న జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో, కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

విశాలాంధ్రకోసం జరిగిన కృషి సమీక్షిస్తూ, విశాలాంధ్ర యేర్పడుతున్నది. ఈ విశాలాంధ్రలో రాయలసీమకన్నా వెనుకబడిఉన్న ప్రాంతము తెలంగాణా. ఈ రెండు ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా, విద్య, పరిపాలన, ఆర్థికాది విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. అందుకు కొన్నాళ్ల పాటు ప్రత్యేకమైన యేర్పాట్లు ఉండకతప్పదు అని శ్రీ రంగా అన్నారు.

అదివిధంగా, కాంగ్రెసు సంఘాలు కూడా, ఒకరినొకరు అర్థంచేసుకొనే వరకు, ఒకవిధంగా సాగవలసి ఉంటుంది అని సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విషయం చెబుతూ, యీప్రణాళికకు 4800 కోట్లు సేకరించడం సాధ్యమయ్యే పనిగాదు; సుమారు 2400 కోట్లు వరకైనా కరెన్సీనోట్లు అచ్చువేయడం సంభవం. ఇందువల్ల ధరలు పెరగకుండా చేసుకోవాలంటే, ఆబాలవృద్ధము కష్టపడి పనిచేసి వస్తూత్పత్తిని పెంపొందించుకోవాలి" అని రంగా హెచ్చరించారు.

'ఈ ప్రణాళికలో ధనవంతులు తమ డబ్బును పరిశ్రమలకు పెట్టుబడి పెట్టి, తమ సంపాదన అభివృద్ధిచేసుకోవచ్చు. గ్రామప్రాంతాల ప్రజలు, కుటీర పరిశ్రమలద్వారా పొట్టపోసుకోవచ్చు. ఈ పైరెండురకాల పరిశ్రమలలోనూ, అభివృద్ధికి, ముఖ్యంగా, విద్య, పరిపాలన, ఆర్థికాది విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. అందుకు కొన్నాళ్ల పాటు ప్రత్యేకమైన యేర్పాట్లు ఉండకతప్పదు అని శ్రీ రంగా అన్నారు.

అదివిధంగా, కాంగ్రెసు సంఘాలు కూడా, ఒకరినొకరు అర్థంచేసుకొనే వరకు, ఒకవిధంగా సాగవలసి ఉంటుంది అని సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విషయం చెబుతూ, యీప్రణాళికకు 4800 కోట్లు సేకరించడం సాధ్యమయ్యే పనిగాదు; సుమారు 2400 కోట్లు వరకైనా కరెన్సీనోట్లు అచ్చువేయడం సంభవం. ఇందువల్ల ధరలు పెరగకుండా చేసుకోవాలంటే, ఆబాలవృద్ధము కష్టపడి పనిచేసి వస్తూత్పత్తిని పెంపొందించుకోవాలి" అని రంగా హెచ్చరించారు.

'ఈ ప్రణాళికలో ధనవంతులు తమ డబ్బును పరిశ్రమలకు పెట్టుబడి పెట్టి, తమ సంపాదన అభివృద్ధిచేసుకోవచ్చు. గ్రామప్రాంతాల ప్రజలు, కుటీర పరిశ్రమలద్వారా పొట్టపోసుకోవచ్చు. ఈ పైరెండురకాల పరిశ్రమలలోనూ, అభివృద్ధిచేసుకోవలసిందిగా మేయర్ విజ్ఞప్తి చెయ్యాలని సూచిస్తూ కలకత్తా పురపాలక సంస్థలో ఒక సభ్యుడు డా॥ కె. పి. ఘోష్ వచ్చు శుక్రవారంనాడు ఒక తీర్మానం ప్రతిపాదిస్తున్నారు

కలకత్తాలో ప్రజలు వాడుతున్న నీళ్లల్లోనూ నెయ్యి, పాలల్లోనూ అణుకిరణ ప్రభావం కనపడిందని కలకత్తా విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు ఇటీవల ప్రకటించారు

శాకాల్లో అణు కిరణప్రమాదం

కలకత్తా పురపాలక సంస్థలో తీర్మానం

కలకత్తా, జూన్ 18: అణుకిరణ ప్రభావానికి లోనైన కాయగూరలు, పాలు మొదలైనవి తీసుకుంటున్న కలకత్తా పౌరులకు ఆరోగ్య భంగ ప్రమాదం ఉన్నందువల్ల హిందూ, పసిఫిక్ మహా సముద్రాలలో అణు, ఉదజని బాంబు ప్రయోగాలు జరపకుండా భారత ప్రభుత్వాన్ని నిర్వహించండా భారత ప్రభుత్వాన్ని తర్యలు తీసుకోవలసిందిగా మేయర్ విజ్ఞప్తి చెయ్యాలని సూచిస్తూ కలకత్తా పురపాలక సంస్థలో ఒక సభ్యుడు డా॥ కె. పి. ఘోష్ వచ్చు శుక్రవారంనాడు ఒక తీర్మానం ప్రతిపాదిస్తున్నారు

కలకత్తాలో ప్రజలు వాడుతున్న నీళ్లల్లోనూ నెయ్యి, పాలల్లోనూ అణుకిరణ ప్రభావం కనపడిందని కలకత్తా విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు ఇటీవల ప్రకటించారు

ఎవరు ఎంతగా సంపాదించుకుంటేనూ అంత ఆనందము తామేగాదు, ప్రభుత్వంగూడా పొంగుతుంది అని ఆయన అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు, వాయకులు, గ్రామాలకు వెళ్లి, ప్రజలజీవితం సుఖవంతమయ్యే మార్గాలు చూడాలని, ఆయాగ్రామాలలో అవసరమైన, పరిశ్రమలను, అభివృద్ధిపనులను గుర్తించి ప్రచారంచేయాలని, అంతేగాని, వాయకత్వంలో పోటీపడి ఒకరినొకరు దిగజార్చుకోవాలని చేసే వృథాకాలహరణ ప్రయత్నాలు విరమించి, పంచవర్ష ప్రణాళిక విజయానికి తోడ్పడాలని హితబోధ చేశారు.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

20-6-56 బుధవారం } { 60 పేజీలు వెల 4 అణాలు

ఈ వారం మధ్యపుటలలో:

అంజలీదేవి, జమున.

చిత్రాలు: నిరూపరాయ్, నళినీజయవంత్, మధుబాల

సినిమా ఫొటోలు. లలాటతిలకం, బీయ్యపుగింజ, వడ్లగింజలు, మహాకవి తిక్కన, తదితర చిత్రాలు.

గోపాలగవేషణ —(ప్రాచీన గాథాలహరి) పి. గణపతిశాస్త్రి

సిమ్మాద్రి —పంతుల శ్రీరామశాస్త్రి

ఫథేర్ పాంచాలీ (సీరియల్) కీ. శే. విభూతిభూషణ్ బెనర్జీ

నీతిలేని మానవులు —మందరపు పద్మ, లలిత

అరుణవలయం (డిటెక్టివ్ సీరియల్) —ఎడ్గార్ వాలెస్

ఎర్రదారం —"చైతన్య"

సాగరగర్భంలో సాహసయాత్ర (బాలసాహితి సీరియల్)—జూల్స్‌వెర్న్

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కుటుంబసంక్షేమం —ఇల్లిందల సరస్వతీదేవి

ఇంకా వార్తా సమీక్ష, బాలసాహితి, సినీమా వగైరా

ఖనిజ పరిశ్రమలో వ్యాపారులకు అవకాశాలు

నిరాకరించడం లేదని మంత్రి శ్రీ మాలవీయా విశదీకరణ

బెంగుళూరు, జూన్ 13: భారతప్రభుత్వం నూతన పారిశ్రామిక తీర్మానంలో, ఖనిజ పరిశ్రమలలో వ్యాపారులకు అవకాశాలను నిరాకరించేది ఏమీలేదని కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయా ఖనిజ సలహా సంఘ సమావేశంలో విశదీకరించారు.

మూడు రోజులుగా జరుగుతున్న ఈ సంఘం సమావేశం ఇవాళ సమాప్తమయింది.

'ఏ జాబితాలోని ఖనిజ పరిశ్రమలో కూడా (అంటే కేవలం ప్రభుత్వం మాత్రమే నిర్వహించదల్చిన పరిశ్రమలో కూడా) ప్రస్తుతం ప్రభుత్వం స్వయంగా గనుల పని ప్రారంభించకుండా విడిచిపెట్టే కొన్ని ప్రాంతాలలో వ్యాపారులు పరిశ్రమలు స్థాపించదలిస్తే అనుమతిస్తారని కూడా శ్రీ మాలవీయా చెప్పారు. అయితే ప్రభుత్వం కొత్త తీర్మానం చెయ్యకముందే దరఖాస్తులు పెట్టుకున్నవారికి ప్రభుత్వం నిర్ణయంలో జోక్యం కొత్తగా అవ్యాయం అని తోచినట్లయితే, ప్రభుత్వం విచారణ జరిపి ప్రాంతాలలో పాత దరఖాస్తుదారుల్ని అనుమతించే అవకాశం ఉందని శ్రీ మాలవీయా చెప్పారు. అయితే ఆ మహాయించే ప్రాంతాలేవో ఇంకా ప్రభుత్వం నిర్ణయించలేదన్నారు.

ప్రభుత్వ ఖనిజ శాఖకూ, పారిశ్రామికుల సంస్థకూ ముఖ్య అనుబంధం ఏర్పడాలి యం. యస్. కృష్ణప్ప ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని సలహా సంఘం నిర్ణయించింది. పై సంఘంలో అయిదు రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు కూడా ఉంటారు.

రెండో ప్రణాళికదృష్ట్యా భూగర్భ శాస్త్ర పరిశోధనశాఖ కృషి, ఖనిజ పరిశ్రమాభివృద్ధి మొదలైనవి సమీక్ష చెయించాలని నిర్ణయించారు.

నిపుణులు కొరవగా ఉన్నందువల్ల కేంద్రప్రభుత్వం తమ ఉద్యోగులను రాష్ట్రప్రభుత్వాలకు పంపలేదని సలహాసంఘం చర్చల్లో తెలియపరిచారు.

రవాణా రేట్లసంగతి యాభత్తు పరిశీలించవలసినదని రైల్వేల ప్రతినిధి తెలియచేశారు.

ఖనిజాలు గనుల అభివృద్ధికోసం కేంద్రం తీయగూరచేసిన బిలను పరిశీలించడానికి రాష్ట్రప్రభుత్వాలు వ్యవధికోరాయి.

గనులకు లైసెన్సు దరఖాస్తులపై రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయముచెయ్యడానికి వ్యవధిపరిమితి నిర్ణయించాలని నిశ్చయించారు. ఆ వ్యవధి మంచిది. దరఖాస్తు నిరాకరించినట్లు భావించి కేంద్రప్రభుత్వానికి అపీల్ చేసుకోవచ్చన్నారు.

గనుల నిపుణులకు శిక్షణనిచ్చే విషయమై ఒక కార్యక్రమం తయారుచెయ్యాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పాఖాల చెరువు

(1) సంగెంమీట కాల్వకు గండుతూమునుంచి అడ్డకాల్వ దీసి సంగెం కాల్వలో కల్పి పల్లపు కాల్వగా మార్చాలి.

(2) ఏటికి ఉన్నగట్లను పునర్నిర్మించాలి. (ఈ. జాలబండ, పసునూరు, తుంగబంధం, మాటువీరారం).

(3) ఈ ప్రధాన కాల్వలకున్న అడ్డ వాగులకు వంతెనలు కట్టాలి.

(4) ప్రతి 50 లేక 100 ఎకరాల భూమికి ఒక తూము నిర్మించాలి.

(5) ప్రస్తుతం ఉన్న కాల్వలను వెడల్పుగానూ, లోతుగానూ చేసి రెండువైపుల గట్లను పక్కా మరమ్మతు చేయాలి.

(6) ఆయకట్టు రోడ్లు మరమ్మతు చేయాలి. నర్సంపేటనుండి మానుకోటకు బస్సులు నడిపే రోడ్డును ఆయకట్టులో ఉన్నదనుక, మరియు పాఖాల ఏటి వంతెనను, మరియు విరారంపాడు నుంచి కొనాపురం మీదుగా పాఖాల చెర్వుకుపోయే రోడ్డును: వీటిని పక్కా మరమ్మతు చేయాలి.

మాదన్నపేట చెరువు

(1) దుబ్బతూమును వెడల్పుచేసి తూము ముందర కాల్వ వెడల్పును పెంచి తూము క్రింది మట్టిని పక్కా మరమ్మతు చేయాలి.

(2) పాఖాల చెరువు కాల్వలకు వలెనే ప్రతి 50 లేక 100 ఎకరాలకు ఒక తూము నిర్మించాలి.

(3) ప్రస్తుతం ఉన్న కాల్వలను వెడల్పుగానూ, లోతుగానూ చేసి రెండువైపుల గట్లను పక్కా మరమ్మతు చేయాలి

(4) ఈ కాల్వలకున్న అడ్డ వాగులకు వంతెనలు కట్టాలి.

(5) నర్సంపేటనుంచి మాదన్నపేటకు మరియు నర్సంపేటనుంచి తిమ్మంపేటకు ఆయకట్టురోడ్లు నిర్మించాలి

"మాకు ప్రాణప్రదమైనఈపథకాన్ని తక్షణమే అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇందులకవసరమైన సహాయం మాకిస్తే వందరూపాయలు కుండా చేయగలమని ఈమహాసభద్వారా ఏకగ్రీవంగా తెలియజేస్తున్నాము. ఇదే సమయంలో ప్రభుత్వం పాఖాల చెరువు అభివృద్ధికిగాను సుమారు నాల్గువందలతుల రూపాయలు కేటాయించినట్లు తెలిసి ఈమహాసభ తన హర్షాన్ని తెల్పుతోంది.

ఈపథకాన్ని అమలుచేయడంలోనూ మరియు ప్రతి సంవత్సరం నీటిని సద్వినియోగం చేయడంలోనూ అవసరమైన సలహాలు పొందటానికి ఈ మహాసభ కార్యవర్గాన్ని అధికార సలహా సంఘంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈమహాసభ తీర్మానిస్తోంది."

తరువాత "పాఖాల, మాదన్నపేట ప్రాజెక్టుల మహాసభ"కు కార్యనిర్వాహకవర్గము అన్ని రాజకీయపక్షాలకు చెందిన కార్యకర్తలతోను తాలూకాలోని అన్నిప్రాంతాల రైతులకు ప్రతినిధులైనవారితోను ఏర్పాటుచేశారు.

అధ్యక్షుడు శ్రీ యస్. నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఏపూరు లక్ష్మీరెడ్డి, శ్రీ అరికిశెపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ పాల్వాయి దామోదర రెడ్డి, కార్యదర్శి శ్రీ రెడ్డి పెనవెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శులు శ్రీ బ్రహ్మం, శ్రీ కె. సుదర్శన్ రెడ్డి, కోశాధ్యక్షుడు దొడ్డి రమణయ్య. మరి ఇరువదిమంది సభ్యులు.

పాక్ భారత నీటితగాదా

లాహోరు, జూన్ 13:

గోవాలో ఖైదీపై కాల్పులు

పోర్చుగీసు పోలీసుల కిరాతకం

పూనాండ్ వాడి, జూన్ 12: నిర్బంధంలో ఉన్న ఆజాద్ గోమంతక దళ కార్యకర్త ఒకరు ఖైదునుంచి పారిపోవటానికి ప్రయత్నించాడనే నెపంతో పోర్చుగీసు పోలీసులు అతన్ని కాల్చివేసారు.

పోర్చుగీసు పోలీసులు గత కొద్ది రోజుల్లో 18 మంది కార్యకర్తలను అరెస్టుచేశారు. వీరిని చాలా అధ్వాన్నంగా చూస్తున్నట్లు తెలుస్తున్నది.

అర్జెంటినా విప్లవ నాయకుని కాల్చివేత

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 18: విప్లవం ఫలిస్తే అర్జెంటినా అధ్యక్షుడు కావలసిన జనరల్ జాన్‌జోస్ వాలిని ప్రభుత్వాధికారులు నిన్న పట్టుకుని కాల్చి చంపివేశారు.

లాప్లాతులో విప్లవనాయకుడైన ఒక కల్నల్‌ను కూడా అధికారులు కాల్చి చంపారు.

విప్లవకారులపై ప్రభుత్వ ఆగ్రహం ఎంత మాత్రం తగ్గలేదు. దేశమంతటా విప్లవానికి సహాయపడిన వారిని వేటాడుతున్నారు. ఇప్పటికి ఆరుగురున్నతోద్యోగులు, 39 మంది ఆఫీసర్లు 252 మంది పౌరులకు మరణదండన విధించి చంపివేశారు.

అరెస్టయిన వారి సంఖ్య దాదాపు 5 వేలుంటుందిట.

ఉత్తమ గ్రంథరచనల పోటీ

తెలుగు భాషాసమితి ప్రకటన

మద్రాసు, జూన్ 18: తెలుగు భాషాసమితి ఈ క్రింది విషయములపై తెలుగులో ఉత్తమ రచనలకు, 1956-[illegible] సంవత్సరానికి, బహుమతులు ప్రకటించింది. 1. హిందూ దేశంలోను, ఇతర [illegible]లోను పున్న ఇతర మతాలపై [illegible] ప్రభావం. 2. ఆయుర్వేదం-[illegible] శాస్త్రీయ పద్ధతిలో దాని [illegible]. 3. ప్రజాతంత్ర రాజ్యాలు [illegible]ని ఎట్లా భారతీయులు [illegible] పెట్టగలిగారు? [illegible] ఆంధ్ర దేశాల పై [illegible] సంస్కృతి. 5. ప్రజాభిప్రాయం [illegible] ప్రజా యంత్రం, [illegible] ప్రభావం. [illegible]లో జల విద్యుత్ [illegible] గల అవకాశం. [illegible] పుస్తకాలు 1/16 [illegible] సైజులో ఉండాలి. [illegible] పుటలకు తక్కువ [illegible] 1949 కు పూర్వం ప్రకటించిన గ్రంథాలు యీ పోటీకి పనికి రావు. పుస్తకాలు ఒక్కొక్క [illegible] ప్రతులు, వ్రాత ప్రతులు రెండేసి ప్రతులు పంపించాలి. [illegible] 1957 ఏప్రిలు ఒకటవ తేదీలోగా భాషా సమితి కార్యదర్శి [illegible] యూనివర్సిటీ బిల్డింగ్సు, మద్రాసు [illegible] అందజేయాలి. ప్రతి ఒక్క [illegible] గ్రంథానికి రు 500 బహుమతి [illegible]. శాస్త్ర గ్రంథాలలో శైలి [illegible]గా ఉండాలి. సాంకేతిక పదాల [illegible]లో యీ పనికి వాడుకలోనికి [illegible] తెలుగు పర్యాయ పదాలను [illegible], అంతర్జాతీయ పారిభాషిక పదాలు [illegible] వాడవచ్చు. తెలుగు పదాలను వాడితే మొదటిసారి ఇంగ్లీషు మూలాన్ని ప్రక్కన మూపాలి అలాటి పదాల పట్టికను, ఆంగ్ల మూలాలతో సహా అనుబంధంలో చేర్చాలి. లిఖిత ప్రతులు బోధపడే దస్తూరీలో ఉండాలి. కొట్టివేతలు గాని, పంపపాదులు గాని లేకుండా పుస్తకాన్ని టైపు చేయించి పంపించాలి. పోటీకి పంపే అచ్చుపుస్తకాలను తిరిగి పంపించారు. ఒక లిఖిత ప్రతినిమాత్రం బహుమతుల నిర్ణయం అనంతరం తిరిగి పంపివేస్తారు.

కెనడా ప్రధానికి బుల్గానిన్ జాబు

ఆయుధాల తగ్గింపు సమస్య

ఆట్టావా, జూన్ 13: ఆయుధాల తగ్గింపుసురించి రష్యాప్రధాని తనకు వ్రాసిన ఒకఉత్తరాన్ని కెనడాప్రధాని లూయీ సెంట్ లారెంట్ నిన్న పార్లమెంటులోనుంచి ఉంచారు. రష్యాకు, కెనడాకు మధ్య ఇట్లు ఉత్తరాలు పడిచి ఇప్పటికి 11 ఎండ్లు గడిచాయి.

ఈ ఉత్తరం ఈనెల 6-నవ్రాసింది. కిందటిసారి 1945లో స్టాలిన్, అప్పటి ప్రధానమంత్రి మెకంజీకింగ్‌కు ఒక ఉత్తరం వ్రాశారు.

పోనే యీ ఉత్తరానికి ప్రధాని ఇంకా జవాబు పంపలేదు. రష్యా ఈ ఉత్తరంతో పాటు మే 6న తాము సైన్యాలను తగ్గిస్తూ చేసిన ప్రకటనను గూడా పంపారు. ఉత్తరంలో ఇలా వుంది. "మీరూ మేము ఆయుధాల తగ్గింపు సమాలోచనల్లో పాల్గొంటున్నాము. ఇటువంటి ముఖ్య విషయాన్ని గూర్చి మీతో ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా మాట్లాడాలని వుంది."

కావేరీ ప్రాంతంలో నూనె గనులు

త్వరలో పరిశీలన

బెంగుటూరు, జూన్ 12: కావేరీ ప్రాంతంలో నూనెగనులకోసం భారత ప్రభుత్వం పరిశోధనలు సాగించడానికి సంకల్పించుకున్నట్లు కేంద్ర సహజ సంపదల మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నిన్న డిల్లీలో చేశారు.

"మన దేశం భూగర్భ శాస్త్రజ్ఞులు దక్షిణ భారతంలో ప్రాక్పశ్చిమ ప్రాంతాలలో నూనె గనులు కనిపించవచ్చునని చెప్తున్నారు.

రష్యన్ నిపుణులు ఈ అభిప్రాయాన్ని ధృవపరిచారు. అయితే ఈ పరిశోధనలు సాగించడం తగిన నిపుణులు లేనందువలన, సాధన సామగ్రి లేనందువలన ఆలస్యం అవుతోంది. ఈ రెండూ లభ్యం కాగానే ప్రభుత్వం ఈ పరిశోధనకు దిగుతుంది" అని శ్రీ మాలవీయా అన్నారు.

దేశంలో బాగా నూనెగనులు కనిపించే ప్రాంతాలను గూర్చి వివరిస్తూ, అవి వింధ్య హిమాలయ మధ్య భూమి లోను, కచ్, రాజస్థాన్, గంగా మైదానం, పశ్చిమ బెంగాలు, అస్సాంలలో బాగా వుండవచ్చని, ఇవి నూనె ప్రాంతంలో వున్నాయని అన్నారు.

శ్రీకాకుళం జిల్లా ప్రణాళికా సంఘం

శ్రీకాకుళంజిల్లా ప్రణాళికాసంఘం 11 వ తేదీన మధ్యాహ్నం జిల్లాకలెక్టరు శ్రీ టి. వి. సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగింది. జిలా ప్రణాళికా కార్యదర్శి శ్రీ యమ్. వి. యస్. సుబ్రమణ్యము జిల్లాలోని రక్షిత కాలువలలో గత నెలలో జరిగిన అభివృద్ధి పనులు తెలియజేశారు.

హైద్రాబాదు కాంగ్రెసు అధ్యక్షుని జాప్యాలు

శ్రీ ధేబర్ సమక్షంలో "త్వరలో పరిష్కరిస్తా"నని చెప్పుకోలు

హైదరాబాదు, జూన్ 12: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ఇక్కడికి వచ్చినప్పుడు నిజాబాదు కాంగ్రెస్ వాదులు ఆయనను కలుసుకొని, తమపై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకొన కూడదో తెలుపమని ప్రదేశకాంగ్రెస్ కార్యదర్శి ఇచ్చిన శ్రీ ముఖాలను ఉపసంహరింపజేయమని కోరారు.

నిజాంబాదు పురపాలక సంఘాధ్యక్షుడు కాంగ్రెసు విధానాలకువ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆయనపై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించేటందుకు అంగీకరించమని, పురపాలక సంఘ కాంగ్రెస్ పార్టీ, ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గాన్ని కోరింది. "కాని ఎంతో కాలానికి సమాధానం రానందున" పురపాలక సంఘ పార్టీ నాయకునిపై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఆమోదించింది దీని ననుసరించి ఆయన తన పురపాలక సంఘాధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. మరొక కాంగ్రెసు సభ్యుడు అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఈ విధంగా అనుమతి లేకుండానే తమ నాయకుని తొలగించినందుకు క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకొనకూడదో తెలుపమని ప్రదేశ్ కాంగ్రెసు పురపాలక సంఘ కాంగ్రెసు సభ్యులందరికీ శ్రీముఖాలు ఇచ్చారు.

వీరితో శ్రీ ధేబర్ దాదాపు 60 నిమిషాలు చర్చించారు. ఈ చర్చలలో ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. నర్సింగరావుకూడా పాల్గొన్నారు. పర్యవసాన మేమిటో తెలియరాలేదు.

వరంగల్లు కాంగ్రెసు నాయకులు శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ భిండారు దండ్రమహాలీశ్వరరావు, డా॥ టి. ఎస్ మూర్తి ప్రభృతులుకూడా శ్రీ ధేబర్‌ను కలుసుకొని శ్రీ దండ్రమహాలీశ్వరరావును కాంగ్రెసు సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగిస్తూ ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు తీసుకున్న చర్యపై నివేదించారు.

గత సంవత్సరం కాంగ్రెసు అధ్యక్షుడు ఇక్కడికి వచ్చినప్పుడు ఈ విషయాన్ని మొదటిసారిగా నివేదించడం జరిగింది. అప్పుడు శ్రీ జె. వి. నర్సింగరావు ఈ తగాదాను త్వరలో పరిష్కరిస్తానని అంగీకరించారని చెప్పారు. కాని ఇంతవరకు ఈ సమస్య అపరిష్కృతంగానే వుందని చెప్పగా, సమావేశంలోనే వున్న శ్రీ జె. వి. నర్సింగరావును "ఏమి, మీరెందుకు పరిష్కరించడంలేదు?" అని శ్రీధేబర్ ప్రశ్నించారు. ఆయన త్వరలోనే, ఒకటిరెండు రోజులలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఆజం జాహి మిలు కార్మిక సంఘాన్ని పదవికి, ప్రదేశ కాంగ్రెస్ తాళీదుకు వ్యతిరేకంగా పోటీ చేసినందుకై శ్రీ దండ్రమహాలీశ్వరరావు పైచర్య తీసుకొన్నారు.

కరీమ్ నగరం జిల్లా కాంగ్రెసు వాదులు కూడా కాంగ్రెస్ అధ్యక్షునికి తమ జిల్లా వ్యవహారాలను వివరించారు. ఈ సందర్భంలో కూడా శ్రీ జె. వి. నర్సింగరావును ప్రశ్నించగా ఒకటి రెండు రోజులలోప్రయాణం గా కరీం నగరం వెళ్ళి పరిష్కారం చేస్తానని ఆయన మాట ఇచ్చారు.

కరీం నగరం జిలా కాంగ్రెస్ అధ్యక్షునిపై మొత్తం దాదాపు 70 మంది సభ్యులలో 37 మంది విశ్వాసరాహిత్య తీర్మానానికి నోటీసు ఇచ్చారు. కాని ఆయన జిల్లా కాంగ్రెస్ సమావేశాన్నే కొల నిర్ణయం లేకుండా వాయిదా వేశారని ఆరోపణ. ఈ విషయంలో ప్రదేశ కాంగ్రెసు కూడా ఏ విధమైన శోక్యమూ కలిగించుకొనలేదు.

హైదరాబాదులో కొత్త కళాశాల

[స్వకీయ విలేఖరి]

హైదరాబాదు, జూన్ 12: హైదరాబాదు అఖిలభారతి పారిశ్రామిక ప్రదర్శనం సమితి వచ్చే మాసం నగరంలో ఒక కొత్త సైన్సు కళాశాలను ప్రారంభించ నిర్ణయించారు.

నగరంలో సైన్సు కళాశాలలు తక్కువున్న కొరతను కొంతవరకు ఈ కొత్త కళాశాల తీర్చగలదు.

ఉస్మానియా పట్టభద్రుల సంఘం దాదాపు 15 సంవత్సరాల క్రితం ఈ పారిశ్రామిక సమితిని ఏర్పాటు చేశారు. ఈ సమితి అప్పటినుంచి ప్రతి సంవత్సరం పారిశ్రామిక ప్రదర్శనలను ఏర్పాటుచేస్తున్నది. ఈ ప్రదర్శనల వల్ల చెప్పుకో దగినంత రాబడిని ఈ సమితి పొందింది. అందులోనుంచే ఈ కొత్త కళాశాలకై పెట్టుబడి పెట్టబడుతున్నది.

ఇంతవరకు ఈ సమితి ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్న మైదానంలోనే "ఆంధ్రప్రదేశ్" ప్రభుత్వం కొత్తదనివాలయ భవనాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది.

ప్రాంతీయ సంచాలకుని విచారణ

ఖమ్మంమెట్టు, జూన్ 12: గత సంవత్సరం జరిగిన మధిర తాలూకా కాంగ్రెస్ యెన్నికలలోనూ, ఇంకా, జిల్లా కాంగ్రెస్ సంఘం తదితర వ్యవహారాలలోనూ అవక తవకలు జరిగాయనీ, ప్రత్యేకించి ఒక వర్గం జరిపిన అన్యాయాలను విచారించాలని, అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి అందజేసిన ఫిర్యాదులు యింతవరకు విచారణకాలేదనీ, వెంటనే యిని పరిశీలిస్తూ న్యాయం జరిపించాలనీ, ఖమ్మం జిలాలో కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ పింగళి తిమ్మలరావు మొన్న హైదరాబాద్ నగరంలో, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్‌ను దర్శించి విజ్ఞప్తి చేశారు.

"ఖమ్మం జిల్లా, మరియు యీంటి పక్కనున్నవంటివి, తదితర జిల్లాల కాంగ్రెస్ సంఘాల వ్యవహారాలను గురించి, పరియెన విచారణ జరపవలసిందిగా, ప్రాంతీయ సంచాలకుడు శ్రీ జగత్ పాల్ సింగ్‌ను ఆదేశించడం జరిగిందనీ వార్తా మైంతి త్వరలో నే, అనగా ఒకటి రెండు వారాలలో నే, ఈ ఆరోపణలన్నిటిలోని నిజానిజాలు విచారిస్తారనీ శ్రీ ధేబర్ తెలిపినట్లు తెలుస్తున్నది.

విచారణ జరగవలసిన పై వ్యవహారాలలో, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. కృష్ణారెడ్డిపై చర్యకు సంబంధించిన వ్యవహారం కూడా వున్నట్లు తెలిసింది" (స్వ. వి.)

ఆగస్టు 26 నుంచి 120 మంది నిరుద్యోగులు

కొత్తగూడెం, జూన్ 13: బొగ్గు గనుల వివాదాల తీర్పు సంఘం నిర్ణయం ఫలితంగా 19 గనుల కాంట్రాక్టులలో పని చేసే 120 మంది, వచ్చే ఆగస్టు 26 నుంచి నిరుద్యోగులవుతారు. ఈ 19 చోట్ల గనుల కాంట్రాక్టులను ఇక్కడి బొగ్గు గనుల కార్మికుల సహకార సంఘం నిర్వహిస్తోంది.

ఈ సంఘానికి గనుల నిర్వాహకులు నెలకు రు 12 వేలు సబ్సిడీ గా యిస్తున్నారు. నిన్న గనుల సంస్థ జనరల్ మేనేజరు యీ సంఘ కార్యదర్శికి ఒక తాఖీదును పంపారు. ఆగస్టు 26 నుంచి సబ్సిడీ నిలిపివేస్తామని అందులో పేర్కొన్నారు.

రాజమండ్రి పురపాలక సంఘ ఎన్నికలు

పోటీ లేకుండా కరగురు ఎన్నిక

రాజమండ్రి, జూన్ 12: రాజమండ్రి పురపాలక సంఘంలోని 36 సభ్యత్వాలకూ 131 మంది దరఖాస్తులు పేశారు, యిప్పటికి 42 మంది దరఖాస్తులను ఉపసంహరించుకున్నారు.

ప్రస్తుత అధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావు (19 వ వార్డు) శ్రీ జిల్లా సుబ్బారావు (7 వార్డు), శ్రీ ఆకుల సుబ్బారావు (17 వార్డు) శ్రీ ఎం. వి. శాస్త్రి (14 వార్డు) కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ లేకుండా తిరిగిఎన్నికయినారు. శ్రీ నూలి నాగేశ్వరరావు (5 వ వార్డు) నుంచి పోటీ లేకుండా ఎన్నికయినారు. వీరు ఎన్నికలలో పాల్గొనటమిదే ప్రథమం. మిగిలిన 31 స్థానాలకు 84 మంది పోటీచేస్తున్నారు. (స్వ. వి.)

అఖిలాంధ్ర వీరశైవ మహాసభ

హైదరాబాదు, జూన్ 11: అఖిలాంధ్ర వీరశైవ మహాసభను ఇక్కడ జరిపించేందుకై వీరశైవ మతాభిమానులు కొందరు సమావేశమై ఆహ్వాన సంఘం మొకటి ఏర్పాటు చేశారు. శ్రీ మదనూరు శ్రీనివాసరావు అధ్యక్షుడు, శ్రీయుతులు కేశలింగ ముక్తు వీరయ్య కాసుల సద్రుగమ్మ, మాడిపు బొంతప్ప, ముద్దా వీరముల్లప్ప ఉపాధ్యక్షులు, శ్రీ ఏన్. బసవరాజు ప్రధాన కార్యదర్శి, శ్రీ టి యస్. దండేశ్వరరావు, పాలకుర్తి విశ్వనాథం సహాయ కార్యదర్శులు, శ్రీయుతులు సాయుడు సిద్ధరామప్ప, బజారు విశ్వనాథము కోశాధికారులు, మరి పదకొండు మంది ఆహ్వాన సంఘ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

తెలంగాణాలోను, ఆంధ్రదేశ ఇతర భాగాలలోను కల వీరశైవులను సమీకరించి, మతాభివృద్ధికి తోడ్పడేటందుకు ఈ మహాసభను జరిపించుటలో ఉద్దేశమని మహాసభ నిర్వాహకులు తెలుపుతున్నారు. మహాసభను వచ్చే ఆగస్టులో జరిపించే ప్రయత్నాలు జరుగుతున్నవి. (స్వ. వి.)

పశ్చిమపాక్ హిందువుల స్థితి

ప్రభుత్వ దుర్నీతిపై శ్రీ ఖన్నా విమర్శ

సిమ్లా, జూన్ 13: సింధు రాష్ట్రంలో హిందువులు, సిక్కుల ఆస్తులను ప్రభుత్వ పరం చేయడానికి వీలుగా అక్కడి కొద్దిగా ఉన్న వేందూ సిక్కు కుటుంబాలను పాకిస్తాన్ నుండి వెడలగొట్టడానికి ఇప్పటికి కూడా కాందిశీకుల ఆస్తి చట్టాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం అమలులో ఉంచిందనీ, ఈ ఉద్దేశంతో కాక పోతే ఆ శాసనాన్ని ఇంతవరకు అమలులో ఉండడంలో అర్థంలేదనీ కాందిశీకుల పునరావాస శాఖా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా అన్నారు.

కాందిశీక సంరక్షణోద్యోగుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన ఇలా అన్నారు "పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఈ కాందిశీక ఆస్తి చట్టాన్ని రద్దుచేయాలని సూచిస్తూ ఆ ప్రభుత్వ పునరావాస శాఖా మంత్రికి కొద్దివారాల క్రితం ఒక లేఖ వ్రాశాను. పశ్చిమ పంజాబు, భావల్పూర్, బెలూచిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలనుండి అల్ప సంఖ్యాకులంతా పశ్చిమ పాకిస్తాన్‌నుండి బలవంతపెట్టి వేశారనీ, వారి ఆస్తులన్నీ కాందిశీకుల ఆస్తులుగా ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నదనీ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు సింధురాష్ట్రంలో కొద్దిమంది సిక్కులు, హిందువులు మాత్రం ఉంటున్నారు. ఈ ముఖ్య వేళా లేఖకు సమాధానం వచ్చింది. కొద్ది కాలంలో ఈ చట్టాన్ని రద్దు చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించింది. అని అందులో ఉంది. కాని అక్కడి సిక్కు, హిందు కుటుంబాలకు ఈ చట్టాన్ని అనుసరించి నోటీసులు పంపారని మాకు వార్తలు అనేకం వచ్చాయి. ఇప్పటి వరకూ అక్కడి హిందువులు పాకిస్తాన్ పట్ల గౌరవం గా ప్రవర్తించారు. ఇప్పుడు వారి ఆస్తులను కూడా స్వాధీనం చేసికొని, ఈ చట్టాన్ని రద్దుచేయాలని ఆ ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అంతా పనీ జరిగిన తరువాతి ఈ చట్టాన్ని రద్దుచేసినా ఒకటే చేయకపోయినా ఒకటే. ఈ విధంగా చేయడంలో అర్థం లేదు. పైగా అల్ప సంఖ్యాకులకు తగిన రక్షణల నిస్తామంటూ సెలవిస్తూ జరిగిన పంపాతనాల్లో జోక్యం చేశారు. ఈ సమావేశం తూర్పు పాకిస్తాన్‌ను గురించి జరిగినా, ఈ రక్షణలు పశ్చిమ పాకిస్తాన్ వారికి కూడా కల్పిస్తారనే అనుకొన్నాం. కాని పాకిస్తాన్ ప్రభుత్వం అవిధంగా చేయకపోయినట్లే. సిక్కు, హిందూ కుటుంబాలను ఇప్పటికే నోటీసులను ఉపసంహరించుకోవలసిందే అభిస్తున్నాను. పశ్చిమ పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకులు రక్షణలకు వీలుగా కాందిశీకఆస్తి చట్టాన్ని రద్దు చేస్తారనే భావిస్తున్నాను."

"భారతదేశంలో ఈ చట్టాన్ని రెండేళ్లుగా భారతప్రభుత్వం అమలులో పెట్టడం లేదు. దురదృష్టవశాత్తు పాకిస్తాన్‌లో ఈ చట్టాన్ని ఇప్పుడు కూడా ఎంతో కఠినంగా అమలు జరుపుతున్నారు. ఇప్పుడు మన దేశంలో ఈ చట్టం ప్రకారం వాలు సు వేల నేరాలు మాత్రం వున్నాయి వీటిని శీఘ్రంగా పరిష్కరించడానికి జిలా న్యాయమూర్తి హోదాలో ముగ్గురు న్యాయమూర్తులను నియమించాం."

దేశాభివృద్ధికి యువజనుల దీక్ష

శ్రీ ధేబర్ ప్రశంస

హైదరాబాదు, జూన్ 13: ఇటీవల జరిగిన యువజన సదస్సులో దేశం నలుమూలలనుంచి వచ్చిన యువజనులు ఎంతో వుత్సాహంతో పాల్గొనడం చూస్తే దేశానికి వుజ్వల భవిష్యత్తు కలదని తోస్తోందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ధేబర్ నేడు విలేఖరులతో అన్నారు. ఢిల్లీ తిరిగివెళ్లేముందు శ్రీ ధేబర్ యిలా అన్నారు:

"యువజనుల వుత్సాహం చూస్తే ఎంతో ముగ్ధుణ్ణి చేసింది. ఈ యువజనులందరూ విద్యార్థులు. ఆహ్వానం స్వీకరించి తమ బాధ్యతలు గుర్తించి దేశం నలుమూలలనుంచీ వచ్చి వీరు పాల్గొన్నారు. స్వేచ్ఛాభారతంలో మొదటిసారిగా యువజనులు యింత దీక్ష, వుత్సాహం చూపడం యిదే మొదటిసారి అనుకుంటాను. ఇలాగే కొనసాగితే దేశానికి ఉజ్వల భవిష్యత్తు వుంటుంది. వారి చేతుల్లో దేశం భద్రంగా వుంటుంది."

"వీరు ముఖ్యంగా రాజకీయాలకు వ్యక్తిగత స్పర్థలకు అతీతులు. ఐక్య కృషి సాగించాలని వారంతా దీక్ష వహించారు. ఇది శుభ సూచకం."

శ్రీ ధేబర్ యీరోజుయం విమానంలో ఢిల్లీ వెళ్లారు. (స్వ. వి.)

నాగ ప్రాంతాల అభివృద్ధి

హైదరాబాదు, జూన్ 13: అస్సాం ఆదివాసుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గవర్నర్ శ్రీ ఫణిభూషణ్ బరువా యివ్వబోయే నివేదికపై హైదరాబాదు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ ఏ. కె. గఫార్ షిల్లాంగుకు బయలుదేరుతున్నారు.

ప్రపంచ జ్ఞానం అలవర్చుకోవాలి

డిగ్రీలే ముఖ్యం కాదని శ్రీ ఓబులరెడ్డి హితవు

పాలూరు, జూన్ 10: మూడ్‌ఖండే నుంచి విశాఖపట్నం తిరిగి వెళుతూ మంత్రి ఓబులరెడ్డి యీ వెలగపల్లి యిక్కడకు వచ్చారు. పురపాలక అధ్యక్షులు శ్రీ దేవ్, శాసన సభ్యులు, అధికార అధికార ప్రముఖులు స్వాగతమిచ్చారు.

పురపాలక సంఘం నిర్మించిన పశువుల దవాఖానాకి మంత్రి ప్రారంభం చేస్తూ కేవలం యిని నిర్మించినంత మాత్రాన సంతృప్తి పడరాదనీ, విద్యార్థులు, యువకులు డిగ్రీలే ప్రధానంగా భావించక తమ తీరిక వేళల యిక్కడి కొచ్చి పత్రికలు పుస్తకాలు చదివేలాగున కృషి చేయాలనీ చెప్పారు. శ్రీ కోతి రెడ్డి వెన్నాసి నాయుడు మంత్రికి పురపాలకుల తరఫున స్వాగత పత్రం సమర్పించారు.

పట్టణంలో పాల సరఫరాకై ఒక పశు పోషణ కేంద్రాన్ని నిర్వహించాలనీ, కొల్లి పెంపకం, తేనె పరిశ్రమ కూడా ముఖ్యమనీ శ్రీ ఓబులరెడ్డి చెప్పారు.

దొంగిలించిన నగల స్వాధీనం

బీమవరంలో ఇద్దరి అరెస్టు

భీమవరం, జూన్ 13: దోరీ అయిన ఒంటిపేట బంగారు గొలుసు, తాళి, కొన్ని వెండి వస్తువులు, రాజమండ్రి, నర్సాపురం, భీమవరములలో దొరికియి విటిని దొంగిలించినవారు, విడి, విడిగా పై మూడు ఊళ్లలోను విక్రయించారట.

ఈ సందర్భంలో, సత్యం అనే ఏలుబండి సత్యనారాయణను, మరొకనిని పోలీసులు అరెస్టు చేయగా, నిర్బంధంలో ఉంచవలసిందిగా మేజస్ట్రీటు ఉత్తర్వు చేశారు.

ఈ నగలు అతిలిలో దొంగిలించినవని అనుమానిస్తున్నారు.

అతిలి గ్రామస్థుడు శ్రీ అన్నెం శేషారావునాయుడు 5 వ తేదీన తమ యింట్లో, రూ. 9600 రొక్కం రూ. 600 విలువగల బంగారు, వెండి వస్తువులు ఇనుప పెట్టె, ట్రంకు పెట్టెలు పగుల గొట్టి దొంగలు యెత్తుకొని పోయినట్లు ఫిర్యాదు చేశారు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. మునిస్వామి ఇన్‌స్పెక్టరు వి. సోమేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టరు ఎం. వెంకటేశ్వరరావుల సహాయంతో, యీ నేరం దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్ర తెలంగాణా కమ్యూనిస్టుపార్టీలు

హైదరాబాదు, జూన్ 12: ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు దండి రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, ప్రభృతులు మొన్న హైదరాబాదు వచ్చారు. తెలంగాణా, ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీలను, సంఘీభవ పరచేటందుకై తీసుకోవలసిన చర్యల గూర్చి పరిశీలించేటందుకే వీరి రాక. తెలంగాణా కమ్యూనిస్టు నాయకులతో ఈ విషయమై చర్చలు జరగడం ఇది రెండవసారి.

ఆంధ్ర, హైదరాబాదు సోషలిస్టు పార్టీ కార్యకర్త సభ్యులు నిన్ననే నగరంలో సమావేశమై పదకొండు మంది సభ్యులతో ఒక సంయుక్త సంఘాన్ని ఏర్పరచిన విషయం పాఠకులకు విదితమే.

గత వారం జరగవలసిన ఆంధ్ర, తెలంగాణా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్త సభ్యుల సంయుక్త సమావేశం, వాయిదా పడింది.

త్వరలో జరగనున్న ఎన్నికలను పురస్కరించుకొని హైదరాబాదు ప్రజాసోషలిస్టుపార్టీలో వచ్చినచీలికలే ఈ వాయిదాకు కారణమని తెలుస్తున్నది.

సోషలిస్టు వ్యవస్థ

శ్రీ తిరుమలరావు సలహా

కేవా, జూన్ 11: వింధ్య ప్రదేశ్ గవర్నరు శ్రీ మొసలికంటి తిరుమలరావు మొన్న దర్బార్ కళాశాలలో ద్వితీయ ప్రణాళిక ప్రవర్తనకు ప్రారంభం చేస్తూ ప్రథమ ప్రణాళికా కాలంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని సమీక్షించారు. అటవీ ఖనిజ సంపదను కొద్దిగా మాత్రమే వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు తరుచు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు కేయాలని కోరారు. సోషలిస్టు వ్యవస్థబోలిన సమాజం కలకాదని ద్వితీయ ప్రణాళిక అమలు ద్వారా సాధించవచ్చునని చెప్పారు.

ఆయుర్వేద వైద్య విశిష్టత

విజయవాడ, జూన్ 11: ఆంధ్ర ఆయుర్వేద మండలి ప్రారంభించిన ఆరోగ్య ప్రచారక కార్యక్రమాన్ని నగర వైద్యులు నిన్న [illegible]. శ్రీ సత్యాల వరదరాజు [illegible]కు అధ్యక్షత వహించారు. శ్రీ కవిరాజ మోహన్ ప్రభుత్వస్వస్థి ఆయుర్వేదంపై పుస్తకంలో యిటువంటి ప్రచారం చాలా అవసరమని చెప్పారు. శ్రీ ప్రసాద్ దళం ప్రచారక కళా బుర్రకథ రూపంలో గానం చేశారు.

ఆయుర్వేదంపట్ల పౌరుల ఆదరాభిమానాలకు కృతజ్ఞత వెల్లడిస్తూ తిరుపతి యాత్ర చేయవలసిందిగా శ్రీ మోహన్ విజ్ఞప్తిచేశారు. ఇరవై వేల పైచిలుకు ఆయుర్వేద వైద్యులు మన రాష్ట్రంలో వున్నారనీ, ప్రజలు, ప్రభుత్వం వీరిని ఆదరించాలనీ కోరారు.







గ్రాండ్ ఫేరీ సర్కస్

ఇప్పుడు పద్మయప్పాస్ మైదానములోని మా జేరాలో విజయవంతముగా ప్రదర్శింపబడుతున్నది.

ఈనెల 17 వ తేదీ ఆదివారం సా॥ 6.30 గంటల ప్రదర్శనమునకు ప్రఖ్యాత సినిమా నటుడు శ్రీ టి. ఎస్. బాలయ్య విచ్చేయుచున్నారు.

మా సర్కసు తిలకించి, నవ్వుంచి ఆనందించుటకు తప్పక విజయము చేయండి.

మీ టిక్కెట్లు ముందుగా తీసికోండి.

ఫోన్ నెం 55323.

ఉ. 9 నుండి మ॥ 1 గం॥ వరకు హెచ్చు తరగతుల టిక్కెట్లు రిజర్వు చేయబడును.

కాంప్లిమెంటరీ టిక్కెట్లన్నియు ఆదివారములందు రద్దు చేయబడును.

కంట్రాక్టరు:

ఇండియన్ ట్రేడర్సు,

158, బ్రాడ్వే, మద్రాసు - 1.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras. 1. Editor: S. Sambhu Prasad.